# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -23 గురువారం 5 -10-2023 పేజీలు -4. వెల రూ.2/-




త్రిష ఒడిలో ఎవరీ బుడతడు..?

8లో

## ప్రధాని మోడీ నీచ రాజకీయాలు

– సిఎం కెసిఆర్ మాట అంటే ఊరుకునేది లేదు

-కడియం శ్రీహరి

-సీఎం కావడానికి మోదీ ఆశీర్వాదం అవసరంలేదు.



2లో

## కన్నెర్రజేస్తే.. కేసు పెట్టాల్సిందే..!!

- బీఆర్ఎస్ నేతల దూకుడు..
- ప్రతిపక్ష పార్టీ నాయకులపై కేసులు!
- కక్ష సాధింపులకు దిగుతున్న తీరు..
- తాజాగా ఓ నేతపై కేసు నమోదుకు యత్నం..
- ప్రచార వాహనాన్ని సీజ్ చేయాలంటూ హుకుం!
- రసవత్తరంగా జిల్లా రాజకీయం..

2లో

# కల సాకారం

### శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన మంత్రి కెటిఆర్

### నీటిని విడుదల చేసి రైతులకు అంకితం

### పథకం ప్రారంభం కావటంతో రైతుల్లో సంతోషం

మిగతా 2లో



నిర్మల్, అక్టోబర్4 జనవాహిని

రెండు దశాబ్దాల నిర్మల్ వాసుల కల సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో సాకారమైంది. దిలావర్‌పూర్ మండలంలోని గుండంపెల్లి వద్ద నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ నంబర్ -27 ( శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఎత్తిపోతల పథకం)ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. స్థానిక మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ఎత్తిపోతల పథకానికి స్విచ్ ఆన్ చేసి కాలువలకు నీటిని విడుదల చేసి రైతులకు అంకితం ఇచ్చారు. శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి ఎత్తిపోతల పథకాన్ని రూ.714 కోట్లతో నిర్మించారు. ఈ పథకం ద్వారా నిర్మల్ నియోజకవర్గంలోని దిలావర్‌పూర్, నర్సాపూర్ (జి), కుంటాల, సారంగాపూర్, నిర్మల్, లక్ష్మణచాంద, మామడ, సోన్ మండలాల్లోని 99 గ్రామాల పరిధిలో గల చెరువులు, కుంటలకు నీరందించే అవకాశం కలిగింది. 20 ఏండ్లుగా ఒకే పంటకు పరిమితమైన భూముల్లో ఇక మూడు పంటలు రానుండగా, అన్నదాతల సంతోషానికి అవధుల్లేకుండా పోతున్నాయి. ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, నిర్మల్ నియోజకవర్గ రైతులకు సాగు నీరందేలా చేసిన సీఎం కేసీఆర్‌కు రైతన్నలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ప్యాకేజీ 27 పనులను మూడు యూనిట్లుగా విభజించి పనులను పూర్తి చేశారు. మొదటి యూనిట్ కింద 32 వేల ఆయకట్టును నిర్దేశించారు. ఇందులో భాగంగా దిలావర్‌పూర్ గ్రామ శివారులో సిస్టర్న్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. దీని ద్వారా లెఫ్ట్ మెయిన్ కెనాల్, రైట్ మెయిన్ కెనాల్‌లోకి సాగు నీటిని ఎత్తి పోయనున్నారు. యూనిట్-1 కింద ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్‌లో గుండంపెల్లి వద్ద ఇప్పటికే పంప్‌హౌస్ నిర్మాణం పూర్తయింది. ఇక్కడ 6.70 కిలోమీటర్ల పొడవుతో అప్రోచ్ చానల్‌ను నిర్మించారు. లెఫ్ట్ మెయిన్ కెనాల్ పొడవు 29.50 కిలో మీటర్లు కాగా, ఈ కాలువ ద్వారా నీటి సరఫరా సామర్థ్యం 140 క్యూసెక్కులు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అలాగే రైట్

పుట్టిన బిడ్డ దగ్గర నుంచి చివరి

## మజిలీ వరకు కెసిఆర్ సంక్షేమ పథకాలు

- ఇది వరకు ఎన్నడూ లేని విధంగా తెలంగాణ అభివృద్ధి
- మహిళలు;తాగునీటి కోసం ఇబ్బందులు
- స్పోర్ట్స్ కిట్లు, మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ
- మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వానికి విజయం ఖాయం : సబిత



చేవెళ్ల రూరల్, అక్టోబర్4 జనవాహిని

పుట్టిన బిడ్డనుంచి చివరి మజిలీ వరకు ప్రతి ఒక్కరికీ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని కౌకంట్లలో బుధవారం తెలంగాణ ప్రభుత్వం అంజేస్తున్న స్పోర్ట్స్ కిట్స్, బతుకమ్మ చీరెలు పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వర్గాల

సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని.. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటింటికీ తాగునీరు అందిస్తున్న ఘనత సీఎం కేసీర్‌దే అన్నారు. గతంలో మహిళలు బిందెలు పట్టుకొని నీటికోసం అనేక పాట్లు పడేవారని,

సీఎం కేసీఆర్ హయాంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా మిషన్ భగీరథ జలాలుసరఫరా అవుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 12 వేల గ్రామాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతితో వాటి రూపు రేఖలు మారాయని, వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు, హరితహారం నర్సరీలు, గ్రామీణ యువతకు అనువుగా ఉండేందుకు క్రీడా

మిగతా 2లో

## పార్టీ కార్యకర్తల్లో జోష్

- ఒక్కరైతుకు గానీ, నిరుపేదకు గానీ ఎలాంటి నష్టం జరగకూడదు
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన సహకారాలను అందిస్తాం
- వరి రైతులను ఆదుకోవడానికి ప్రత్యేక దృష్టి
- శ్రేణులను ఉత్తేజ పరిచేలా కెటిఆర్ ప్రసంగం



జగిత్యాల,అక్టోబర్4జనవాహిని

జగిత్యాల పర్యటనతో కెటిఆర్ కార్యకర్తల్లో జోష్ నింపారు.సంజయ్ కుమార్ ఎమ్మెల్యేగా సమర్థవంతమైన పాలనను అందించారన్నారు. ఒక్క సారి ఎమ్మెల్యేగా గెలిపిస్తేనే తిరుగులేని అభివృద్ధి చేసిన సంజయ్ కుమార్‌ను మరోమారు గెలిపిస్తే ఎంత అభివృద్ధి జరుగుతుందో ఊహించలేమన్నారు. జగిత్యాల నియోజకవర్గానికి మంత్రి కేటీఆర్ పలు వరాలు ప్రకటించారు. జగిత్యాల పట్టణంలో ఒక్కరైతుకు గానీ, నిరుపేదకు గానీ ఎలాంటి నష్టం జరగకుండా మాస్టర్ ఎలాన్ అమలుకు కృషి చేస్తామని ప్రకటించారు.

మిగతా 2లో



2లో

పవన్ దాడి వ్యాఖ్యలపై

## పోలీసుల సీరియస్

- పవన్ కల్యాణ్ ఆరోపణలపై పోలీసులస్పందించారు.
- ఆధారాలు చూపాలంటూ నోటీసులు
- తాము పంపిన నోటీసులకు పవన్ నుంచి ఎలాంటి రిప్లై రాలేదని
- రెచ్చగొట్టే భాష, సైగలు పవన్ మానుకోవాలి
- కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా కౌంటర్

పసుపు బోర్డు గిరిజన వర్సిటీకి

## కేంద్రం ఆమోదం

-కృష్ణాజలాల వివాఆదంపై బోర్డు ఏర్పాటు- ఉజ్వల గ్యాస్ సిలిండర్ ఇక 300 రాయితీ

- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు ప్రకటన




న్యూఢిల్లీ,అక్టోబర్4జనవాహిని :కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుతో పాటు ములుగులో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తెలంగాణలో గిరిజనుల ఉన్నత విద్య కోసం ఈ వర్సిటీని రూ.889.07కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర కేబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రులు అనురాగ్ ఠాకూర్, కిషన్ రెడ్డి సహా పలువురు మీడియాకు వెల్లడించారు. ఉజ్వల పథకం లబ్దిదారులక్యూస్ సిలిండర్ పై ఇచ్చే రాయితీని రూ.300లకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. తెలుగు రాష్ట్రాల

మిగతా 2లో

## పుట్టిన బిడ్డ దగ్గర నుంచి చివరి మజిలీ వరకు కెసిఆర్ సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ (తరువాయి)

మైదానాల ఏర్పాటు తదితర వాటితో ప్రజలకు సౌక ర్యాలు కల్పిస్తున్నామని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు అందిస్తున్న స్పోర్ట్స్ కిట్లు, మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ శివ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహులు, కౌకుంట్ల, అంతారం సర్పంచ్‌లు గాయత్రీగోపాలకృష్ణ, సులోచనాఅంజన్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తోట శేఖర్, ఆలూర్, తల్లారం, తంగడిపల్లి సర్పంచ్‌లు విజయలక్ష్మి నర్సింహులు, గూడెం సురేందర్, అనూష సత్తయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ నీచ రాజకీయాలు

జనగామ,అక్టోబర్4 నిజామాబాద్ సభలో ప్రధాని మోదీ నీచ స్థాయికి దిగజారి మాట్లాడారు. తెలంగాణకు నిధులు కేటాయిస్తారని ఆశపడ్డాం. దానికి భిన్నం తెలంగాణ సమాజాన్ని అగౌరపరిచేలా.. కేసీఆర్‌ను అవమాన పరిచేలా.. మాట్లాడడం జుగుప్సకరమని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎంలు, ప్రధానితో ఎన్నో విషయాలు చర్చిస్తారు. వాటిని రాజకీయాలకు వాడుకోవడం సిగ్గు చేటన్నారు. ప్రజాస్వామ్యవాదయకు తీవ్రంగా ఖండించాలి.కేటీఆర్ సీఎం కావడానికి మోదీ ఆశీర్వాదం అవసరంలేదు. నిన్ను అడిగేవాడు ఎవరు లేరన్నారు. కేటీఆర్‌ను సీఎం చేయాలంటే ప్రజలు అనుకుంటే అడ్డుకోవడం నీ అయ్య నుంచి కూడా కాదని ఘాటుగా విమర్శించారు. దీన్ని బట్టే ఆయన జ్ఞానం ఏందో తెలుస్తున్నదని ఎద్దేవా చేశారు. మోదీ తెలంగాణ రాష్ట ఏర్పాటుపై కూడా మొదటి నుంచి పరిచేలా మాట్లాడుతున్నారు. మోదీకి సిగ్గుంటే.. మనిషి వైతే విభజన హామీలను తొక్కి పట్టి వాటిని తొమ్మిదేళ్లుగా ఎందుకు నెరవేర్చలేదని మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధి లో నీ భాగస్వామ్యం ఏది? కాజీపేట కోచర్ ఫ్యాక్టరీ సర్వే కనీసం చేయించావా..అని నిలదీశారు. కాళేశ్వరానికి జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదన్నారు. బీజేపీ వాళ్లకు ఓట్లు అడిగే నైతికత లేదన్నారు. అడుగడుగునా తెలంగాణను అవమనిస్తున్నారు. ఇలాంటి పార్టీ తెలంగాణకు అవసరమా అనేది ప్రజలు ఆలోచించాలన్నారు. దళిత, మైనారిటీ వ్యతిరేక, తెలంగాణ, రైతాంగ వ్యతిరేక బీజేపీని తెలంగాణ ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

## బిజెపి అబద్ధానికి పర్యాయపదం

హైదరాబాద్,అక్టోబర్4 బీజేపీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అబద్ధం అనే పదానికి పర్యాయపదాలని మరోమారు స్పష్టమైందని తెలంగాణ రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి అన్నారు. ఎన్నికల కోసం బీజేపీ ఏ స్థాయిలో దిగజారుడు రాజకీయాలు చేస్తుందో నిజామాబాద్ సభలో మోదీ మాట్లాడిన దానిని బట్టి అర్థం చేసుకోవచ్చని తెలంగాణ రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్, సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రధాని మోదీపై మండిడ్డారు. అసలు మోదీ పుట్టిన తేదీ అబద్ధం. చాయ్ అమ్మింది అబద్ధం. అచ్చేదిన్ తెస్తానని చెప్పింది అబద్ధం. ఆయన, మాటలు, చేతల్లో ఒక్కటి కూడా నిజం లేదని విమర్శించారు. అబద్ధాల పునాదుల మీద పుట్టి.. జనాలకు అబద్ధాలను నిజాలుగా ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి మోదీ తెలంగాణకు వచ్చి నిజాలు ఎలా మాట్లాడతాడు. బీజేపీకి తెలంగాణలో పుట్టగతులు లేకుండా పోయాయి. దీంతో ఫ్రస్టేషన్ లో నోటికొచ్చిన అబద్ధాలన్ని చెప్పి ప్రజలను తప్పుదారి పట్టించి నాలుగు ఓట్లు వేయించుకుందామనే కుటిల ప్రయత్నం చేశారు. సిగ్గు,ఎగ్గు వదిలేసి ప్రధాని పదవికి ఉన్న గౌరవాన్ని దిగజార్చేలా మాట్లాడారని మండిపడ్డారు. నిజామాబాద్‌లో మోదీ మాట్లాడిన దాంట్లో ఒక్క మాట కూడా వాస్తవం లేదు. మోదీ మాట్లాడిన దాన్నిబట్టి చూస్తే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓట్ల కోసం ఇంకా ఎంత నీచానికి దిగజారుతారు. కుటిల రాజకీయాలు చేస్తారనేది ఊహించుకోవచ్చు అన్నారు. రాష్ట్రంలో అబద్ధాలు ప్రచారం చేసి అల్లకల్లోలం సృష్టించి తద్వారా ఓట్లు వేయించుకోవాలనే దుష్ట సంప్రదాయానికి బీజేపీ ప్రణాళికలు చేసినట్టు దీని ద్వారా స్పష్టమవుతున్నది.

# కన్నెర్రజేస్తే.. కేసు పెట్టాల్సిందే..!!

కుమురం భీం: ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ జిల్లాలో రాజకీయ వేడి మరింతగా రాజుకుంటోంది. అధికార పార్టీ, ప్రధాన విపక్ష పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొంటున్నాయి. విజయమే లక్ష్యంగా బరిలో దిగుతున్న అధికార బీఆర్ఎస్ పార్టీ నేతలు.. తమ సమీప అభ్యర్థులపై ఆధిపత్యం చెలాయించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.
అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. అత్యవసరమైతే తమ అమ్ముల పొదిలో ఉన్న 'పవర్'ను చివరి అస్త్రంగా ఉపయోగించేందుకు సైతం వెనుకాడడం లేదని తెలుస్తోంది. ఇటీవల జరుగుతున్న కొన్ని ఘటనలే అందుకు కారణమని రాజకీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జిల్లాలో రెండు నియోజకవర్గాలు ఉన్నాయి. అందులో అధికార బీఆర్ఎస్ పార్టీ ఆసిఫాబాద్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే ఆత్రం సక్కును కాదని, జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మికి టికెట్ కేటాయించింది. సిర్పూర్ నియోజకవర్గ అభ్యర్థిగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను ప్రకటించింది.
కాంగ్రెస్, బీజేపీల్లో అభ్యర్థులెవరన్నది నేటికీ తేలలేదు. సిర్పూర్‌లో బహుజన్ సమాజ్ పార్టీ మాత్రం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మొదటి విడత జాబితాలోనే టికెట్ ఖాయం చేసింది. దీంతో అక్కడ చతుర్ముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ నుంచి కోరళ్ల కృష్ణారెడ్డి, రావి శ్రీనివాస్ టికెట్‌ను ఆశిస్తుండగా.. బీజేపీ నుంచి డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబుతోపాటు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ సైతం పోటీ పడుతున్నారు.
ఇక ఆసిఫాబాద్ విషయానికొస్తే కాంగ్రెస్ నుంచి డాక్టర్ గణేష్ రాథోడ్, శ్యాంనాయక్, మర్సుకోల సరస్వతి టికెట్ కోసం ముమ్మర యత్నాలు చేస్తున్నారు. ఇంత వరకు అంతా బాగానే ఉన్నప్పటికీ.. అధికార పార్టీ అభ్యర్థులు మాత్రం తమకు గట్టి పోటీ ఇస్తారనుకునే ప్రతిపక్ష పార్టీల నేతలపై ఓ కన్నేసి ఉంచినట్లు సమాచారం. వారు ఏ చిన్న తప్పు చేసినా దానిని భూతద్దంలో చూపాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

## జగిత్యాల పర్యటనతో పార్టీ కార్యకర్తల్లో జోష్



జగి త్యాల ప్రాంతంలో మామిడి రైతులు ఎక్కువగా ఉన్నారని, మామిడి మార్కె ట్ అభివృద్ధికి, మామిడి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుం టున్నానన్నారు. వరి రైతులను ఆదుకోవడానికి ప్రత్యేక దృష్టి సారిస్తామ న్నారు. జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు 70 వేలకు పైగా మెజా ర్టీ అందించి అసెంబ్లీకి పంపాలని, అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని మంత్రి కేటీఆర్ ప్రజలకు హామీనిచ్చారు. జగిత్యాల పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన సహకారాలను అందిస్తానన్నారు. ధర్మపురి పట్టణంలోని పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్స వానికి, బహిరంగ సభలో ప్రసంగించేందుకు మంత్రి కేటీఆర్ మంగళవారం హాజరయ్యారు. దర్మపురి పట్టణాభివృద్ధి లకోసం రూ 25 కోట్లు నిధులు ఆయన మంజూరు చేశారు. ఈ సందర్భంగా మొదట ఆయన రూ 8.50 కోట్లు నిధులచే నిర్మించిన 50 పడకల మాతా శిశు సంరక్షణ ఆసుప త్రి భవనాన్ని హోంమంత్రి మహమూద్‌అలీ, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈ శ్వర్‌చే కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వివేకానంద చౌక్ వ ద్ద రూ రూ 247.86 కోట్లు నిధులచే చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను సూచించే పైలాన్‌ను ఆవిష్కరించారు. అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ సీఎం కేసీఆర్‌కు నమ్మిన వ్యక్తి కొప్పుల ఈ శ్వర్ అంటూ ఆయన కొనియాడారు. అడిగితే కాదనేది లే దని సీఎం కేసీ ఆర్ ప్రత్యేక దృష్టి సారించి ధర్మపురి మున్సిపాలిటీగా ఏర్పా టు చేసి అభి వృద్ధి కోసం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దినట్లు ఆయన తెలిపారు. ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దయితే అడిగిన 24 గంటల్లో వ్యవసాయ కళాశాల మంజూరు చేసామన్నారు. ధర్మపురి గోదావరి నదీ తీరాన కరకట్టల నిర్మాణం, ఒక ఐటీఐ కళాశాల, సబ్ ట్రెజరరీ ఆఫీస్ ఏర్పాటు కోసం సీఎం కేసీఆర్ దృష్టికి తీసుక వెళ్లి వెంటనే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీని గోదావరి నదిలో ముంచి వేసి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే గజ్వేల్ తరహాలో అభివృద్ధి జరుగుతుందన్నారు. మంత్రి సుమారు 1500 కోట్లు పైగా నిధులతో ధర్మపురి నియో జకవర్గ పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ధర్మపురి పట్టణాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేసి, అభివృద్ధి కోసం వందల కోట్లు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ పాలన దేశానికే ఆద ర్శంగా నిలిచిందన్నారు. అంతకు ముందు లబ్దిదారులకు గృహలక్ష్మి, బీసీ బంధు, దళితబంధు మంజూరు పత్రాలు, స్కూటీలను మంత్రి కేటీఆర్ పంపిణీ చేశారు. ఆసియా స్థాయి క్రీడల్లో రాణించి 7 ఈవెంట్స్‌లో కాంస్య పత కాలు సాధించిన అగసార నందిని అనే సోషల్ వెల్ఫేర్ కళాశాలకు చెంది న విద్యార్థిని మంత్రి శాలువా కప్పి సన్మానం చేసి రూ 5 లక్షల చెక్కును అందించారు.

## సాగునీటి ప్రాజెక్టుల్లో పూర్తి నిర్లక్ష్యం

(మొదటి పేజీ (తరువాయి)

సిపిఎం ఆధ్వర్యాన జిల్లా సమగ్రాభివృద్ధి యాత్రలు జరుగుతున్నాయి. నెల్లూరు జిల్లాలో మూడు బృందాలు పాదయాత్రలకు శ్రీకారం చుట్టాయి. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సీతారామసాగర్ ప్రాజెక్ట్ కోసం సిపిఎం పలు పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. కృష్ణా జలాలను శ్రీశైలం నుంచి ఒక కాలువ ద్వారా వెలుగొండ ప్రాజెక్టుకు, సీతారామ సాగర్‌ను నిర్మించి మరో కాలువ ద్వారా నీరు అందిస్తే ఉదయగిరి, ఆత్మకూరు ప్రాంతాలతోపాటు కడప, ప్రకాశం జిల్లాల్లోని మరికొన్ని ప్రాంతాలు కూడా సస్యశ్యామలం అవుతాయన్నారు. వెలుగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం, పునరావాస కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రానికి ప్రధాని మోడీ చేసిన ద్రోహం ప్రజలు మర్చిపోలేదని తెలిపారు.

అత్యధిక ఎంపి స్థానాల్లో వైసిపిని గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి... అధికారంలోకి వచ్చాక మోడీకి భయపడి ప్రత్యేక హోదా పోరాటాన్ని పక్కనపెట్టారని, అదానీ, అంబానీ లాంటి కార్పొరేటర్లకు రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. జాతీయ రహదారి నిర్మాణంలో భూములు, ఇళ్లను కోల్పోయిన తమకు ప్రభుత్వం నుంచి ఎటువంటి నష్టపరిహారమూ ఇప్పటికీ అందలేదని పలువురు గ్రామస్తులు శ్రీనివాసరావు దృష్టికి తీసుకొచ్చారు. నిలువునా ముంచేసినా బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి ఎందుకు సాగిలపడుతున్నాయని ప్రశ్నించారు. ప్రశ్నిస్తానని వచ్చిన పవన్ ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.

రాష్ట్రంలోని రెండు పార్టీల తగాదాల్లో ప్రజలు నలిగిపోతు న్నారన్నారు. గత ప్రభుత్వం రాజధాని అమరావతిని భ్రమరావతిగా మిగిల్చిందని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పుడు మూడు రాజధానులని అంటున్నారని దుయ్యబట్టారు. దీనిపై ప్రధాని మోడీ నోరు ఎందుకు మెదపడంలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ అభివృద్ధి చెందాలని సిపిఎం కోరుకుంటోందని తెలిపారు.

## పసుపు బోర్డు గిరిజన వర్సిటీకి కేంద్రం ఆమోదం

(మొదటి పేజీ (తరువాయి)

మధ్య కృష్ణా జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి విధివిధానాలు రూపొందించాలని రెండో కృష్ణా ట్రైబ్యునల్‌కు మంత్రివర్గం విజ్ఞప్తి చేసిందన్నారు. ఈ నిర్ణయం వల్ల 50లక్షల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని కిషన్ రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. కొత్త నిబంధనలు రూపొందించి తమ వాటాను తేల్చాలని తెలంగాణ కోరుతోందన్నారు. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జలాల పంపిణీ చేయాలన్నారు. కేంద్రం నిర్ణయంతో తెలంగాణ ఆకాంక్ష నెరవేరుతుందని కిషన్ రెడ్డి తెలిపారు.ఉజ్వల పథకం కింద పేదలకు సరఫరా చేసే వంట గ్యాస్ సిలిండర్‌పై ప్రస్తుతం కేంద్రం రూ.200ల చొప్పున రాయితీ ఇస్తుండగా.. తాజాగా దాన్ని 300లకు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 14.2 కిలోల వంటగ్యాస్ సిలిండర్ మార్కెట్ ధర రూ.903 ఉండగా.. ఉజ్వల లబ్దిదారులు రూ.703 చొప్పున చెల్లిస్తున్నారు. తాజాగా కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంతో ఇకపై ఆ లబ్దిదారులంతా సిలిండర్‌కు రూ.603 చొప్పున చెల్లిస్తే చాలు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం సమావేశం అయింది. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

## రెండు దశాబ్దాల నిర్మల్‌వాసుల కల సాకారం

మెయిన్ కెనాల్ పొడువు 13.50 కిలోమీటర్లు కాగా, నీటి సరఫరా సామర్థ్యం 100 క్యూసెక్కులుగా ఉంది. ఇదిలా ఉంటే రెండో యూనిట్ కింద 5 వేల ఎకరాల ఆయకట్టును నిర్ధేశించారు. దీనికోసం దిలావర్‌పూర్ గ్రామ శివారులో మొదటి పంప్‌హౌస్ డెలివరీ సిస్టర్న్ వద్ద రెండో పంప్‌హౌస్‌ను నిర్మించారు. ఇక్కడి నుంచి పంపింగ్ ద్వారా నీటిని ఎత్తి పోయనున్నారు. దీని పరిధిలో లెఫ్ట్ కెనాల్ పొడువు 7.50 కిలోమీటర్లు కాగా, రైట్ కెనాల్ పొడువు 3.75కిలోమీటర్లుగా ఉంది. ఆయా కెనాల్స్ నీటి సరఫరా సామర్థ్యం 20 క్యూసెక్కులుగా ఉంది. అలాగే.. 3వ యూనిట్ కింద 13 వేల ఆయకట్టును నిర్ధేశించారు. సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామం వద్ద మూడో పంప్‌హౌస్ నిర్మాణంలో ఉంది. ఈ పంప్‌హౌజ్‌లోని రెండు పం పుల ద్వారా సరస్వతీ కెనాల్‌లో నుంచి నీటిని ఎత్తి పోయాలని ప్రతిపాదించారు. దీనికింద 17.50 కిలోమీటర్ల మేర లెఫ్ట్ కెనాల్, 1.90 కిలోమీటర్ల మేర రైట్ కెనాల్‌ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి

## పవన్ దాడి వ్యాఖ్యలపై పోలీసుల సీరియస్

మచిలీపట్టణం,అక్టోబర్4వారాహి యాత్రలో భాగంగా పెడన సభలో ప్రభుత్వం అసాంఘిక శక్తులతో దాడులు చేయించేందుకు కుట్ర చేస్తోందన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోపణలపై పోలీసులు తీవ్రంగా స్పందించారు. దీనికి సంబంధించి ఆధారాలు చూపాలంటూ పోలీసులు పవన్ కళ్యాణ్‌కు నోటీసులు జారీ చేశారు. నిజానికి ఈ కామెంట్స్ ఒక్కసారిగా కలకలం సృష్టించగా, తీవ్ర ఆరోపణలపై పోలీసులు స్పందించారు. పవన్ చేసిన ఆరోపణలపై సాక్ష్యాలు ఉంటే సమర్పించాలని జనసేన అధినేతకు కృష్ణా జిల్లా పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఆ సమాచారానికి బేస్ ఏంటని ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా వ్యాఖ్యలు, ఆరోపణలు చేయడం సరికాదని కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా కౌంటర్ ఇచ్చారు. తాము ఇచ్చిన నోటీసులకు రిప్లై రాలేదని అలా రాని పక్షంలో ఆయన చేసిన ఆరోపణలు నిజం కావని అభిప్రాయపడాల్సి ఉంటుందన్నారు. పవన్ కల్యాణ రెచ్చగొట్టే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని అందుకే నోటీసులు ఇచ్చామన్నారు పోలీసులు. దాడులు జరగుతాయనే సమాచారం ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలని కోరినట్టు పేర్కొన్నారు. తాము పంపిన నోటీసులకు పవన్ నుంచి ఎలాంటి రిప్లై రాలేదని పోలీసులు వివరించారు. రిప్లై రాలేదంటే ఆయన నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారాని అనుకోవాలా? అని ప్రశ్నించారు. ఎటువంటి సమాచారంతో పవన్ వ్యాఖ్యలు చేశారని నిలదీశారు. సరైన ఆధారాల్లేకుండా వ్యాఖ్యలు, ఆరోపణలు చేయకూడదని పోలీసులు హితవు పలికారు. ఇంకా ఏమన్నారంటే... బాధ్యతారాహిత్యంగా ఆరోపణలు చేస్తే పర్యవసానాలు ఉంటాయి. రెచ్చగొట్టే భాష, సైగలు మానుకుని మాట్లాడాలి. మా సమాచార వ్యవస్థ మాకుంది. పవన్ కంటే నిఘా వ్యవస్థ మాకు బలంగా ఉంది. అసాంఘిక శక్తులుంటే కచ్చితంగా చర్యలు తీసుకుంటాం అని ఎస్పీ జాషువా అన్నారు. పెడనలో జరగనున్న వారాహి యాత్రలో అలజడి సృష్టించేందుకు వైఎస్ఆర్‌సీపీ గూండాలు, రౌడీలతో ప్రయత్నిస్తోందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. రాళ్ల దాడులు చేసి రక్తపాతం సృష్టించాలని అనుకుంటు న్నారని మచిలీపట్నంలో ఆరోపించారు. ఈ అంశంపై తనకు స్పష్టమైన సమాచారం ఉందని.. వైసీపీ వాళ్లు ఎంత రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దని పార్టీ శ్రేణులను కోరారు. వారాహి యాత్రపైకి రాళ్లతో ఎవరైనా దాడులకు వస్తే వారిపై దాడి చేయవద్దని పట్టుకుని పోలీసులకు అప్పగించాలన్నారు. పెడనలో రెండు, మూడు వేల మంది రౌడీముకలు రాళ్ల దాడుల కోసం వచ్చే అవకాశం ఉందన్నారు. పెడనలో జరిగే పరిణామాలకు ప్రభుత్వం, డీజీపీ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పులివెందుల రౌడీయిజం చేయాలని చూస్తే ఊరుకోమని ఈ అంశంపైతమకు స్పష్టమైన సమాచారం ఉందన్నారు. జగన్ రెడ్డి ఇలాంటి పిచ్చి పిచ్చి వేషాలేస్తే భవిష్యత్‌లో దారుణమైన పరిస్థితులు ఉంటాయని గుర్తుంచుకోవాలని పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

## నల్లగొండలో సస్యశ్యామలం చేస్తాం

నల్లగొండ,అక్టోబర్4: దేశంలో ఏ రాష్ట్రంలో కూడా చేపట్టని విధంగా అనేక పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఎంతో పారదర్శకంగా డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేసి, పేదలకు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. బుధవారం దేవరకొండలో 544 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందజేసి, ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సబ్బండ వర్ణాల సంక్షేమ లక్ష్యంగా సీఎం కేసీఆర్ సుపరిపాలన అందిస్తున్నారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి పెళ్లి చేసే వరకు ప్రతి బిడ్డను సంరక్షిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ నాయకత్వంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందు తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు 60 ఏళ్లు దేశాన్ని పాలించిన సర్వ నాశనం చేశాయని మండిపడ్డారు. దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గెలుపు ఎప్పుడో ఖాయమైంది. నల్లగొండలో ఇంచు భూమి ఖాళీ లేకుండా సస్యశ్యామలం చేసాం. వచ్చే ఎన్నికల్లో 12 స్థానాలను మళ్లీ బీఆర్ఎస్ గెల్చుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ చీటర్స్.. ఫైటర్స్ : మంత్రి కెటిఆర్

### బిజెపి తీరుపై కెటిఆర్ మండిపాటు

### మాకు ఏ పార్టీతోనూ పొత్తు అవసరం లేదు

హైదరాబాద్,అక్టోబర్4:తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోలేదని.. ఆ అవసరం కూడా లేదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) ద్వారా బీఆర్ఎస్‌పై మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ఓడించేందుకు గతంలో ప్రతిపక్షాలు అన్నీ కలిసి పనిచేశాయని ఆయన గుర్తు చేశారు. బీజేపీ అంటే బిగ్గెస్ట్ ఝూటా పార్టీ అని.. 2018లో ఆ పార్టీ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ వచ్చి బీఆర్ఎస్‌కు మద్దతిస్తామని తెలిపారని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. ఢిల్లీ బాస్‌ల అనుమతి లే కుండానే లక్ష్మణ్ ఈ వ్యాఖ్యలు చేశారా? అని ప్రశ్నించారు. అప్పుడే బీజేపీ చేసిన ఆఫర్‌ను బీఆర్ఎస్ తిరస్కరించిందని స్పష్టం చేశారు.అప్పట్లో కె.లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వార్తాకథనాలను కూడా ట్విట్టర్ ద్వారా పోస్టు చేశారు. సెలెక్టివ్ అమ్నేషియాతో బాధపడుతూ.. ఇష్టం వచ్చినట్లు స్టోరీలు అల్లే పొలిటికల్ టూరిస్టులు ఈ విషయాన్ని తెలుసుకోవాలని అన్నారు. 105 స్థానాల్లో డిపాజిట్లు కూడా రాని పార్టీతో పొత్తు పెట్టుకునే అవసరం మాకు లేదన్నారు. జీహెచ్ఎంసీలో బీఆర్ఎస్‌కు సంపూర్ణ మెజారిటీ ఉండగా.. బీజేపీ మద్దతు తీసుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.

# బతుకమ్మ ప్రత్యేకత ప్రపంచానికి చాటిన ఘనత తెలంగాణ ది

## దసరా కానుకగా చీరలు క్రీడల కిట్లు పంపిణీ

## రాష్ట్ర పౌర సంబంధాలు భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి

వికారాబాద్ జిల్లా అక్టోబర్ 4 జనవాహిని ప్రతినిధి :- బతుకమ్మ వేడుకలతో తెలంగాణ ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిన ఘనత రాష్ట్ర ప్రభుత్వందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు , గనులు భూగర్భవనరుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో దసరా కానుకగా బతుకమ్మ చీరల పంపిణీ, క్రీడా పరికరాల పంపిణీకి మంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రితోపాటు స్థానిక ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ , మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ లు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లాలో 2 లక్షల 73 వేల మంది మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామన్నారురర. జిల్లా లోని 588 నిత్యావసర సరుకుల పంపిణీ డీలర్ల ద్వారా అధికారుల పర్యవేక్షణ లో దసరా లోపు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నాం.రాష్ట్రంలో 18 వేల పంచాయతీలకు 100 కోట్లతో క్రీడా పరికరాల పంపిణీ :మంత్రి మహేందర్ రెడ్డి గ్రామీణ క్రీడాకారుల వికాసం కోసం రాష్ట్రంలో 18వేల గ్రామ పంచాయితీలకు 100 కోట్ల నిధులతో క్రీడా పరికరాలను అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో క్రీడాప్రాంగణాలు పూర్తి చేసుకున్న 574 గ్రామ పంచాయతీలు, పలు మున్సిపల్ వార్డులతో కలిపి 3 కోట్ల 13 లక్షల రూపాయలతో 626 యూనిట్లను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాలు, గ్రామీణ క్రీడాకారులను ప్రభుత్వం అందిస్తున్న పరికరాలను ఉపయోగించి క్రీడాకారులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఆర్డిఓ విజయకుమారి, డిఆర్డిఓ కృష్ణన్,డివైఎస్ఓ హనుమంతరావు, డిఇఓ రేణుకా దేవి, మెప్మా పీడీ రవికుమార్, కలెక్టరేట్ ఏవో అమరేంద్ర కృష్ణ , ఎంపీడీవో సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.










# 102 కోట్లతో తాండూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం....

## అనేక పనులకు శంకుస్థాపన- ప్రారంభోత్సవం

## రాష్ట్ర పౌర సంబంధాలు భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి

వికారాబాద్ జిల్లా అక్టోబర్ 4 జనవాహిని ప్రతినిధి :- తాండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.బుధవారం తాండూర్ నియోజకవర్గంలో 102 కోట్ల 28 లక్షల అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తో కలిసి మంత్రి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు గావించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ..దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ప్రభుత్వంపై ఎంత భారం ఉన్నప్పటికీ రైతుల సంక్షేమ కోసం రైతు బీమా, రైతు బంధు , రుణమాఫీ కార్యక్రమాలను చేపడుతూ రైతు పక్షపాతిగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు. దళిత బంధు పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులు ఎంపిక చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని మంత్రి సూచించారు. జీవంగి బ్రిడ్జి నిర్మాణంలో భూమిని కోల్పోయిన రైతులకు త్వరలోనే నష్టపరిహారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పేదలకు అండగా ఉంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళు న్నామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వ్యక్తిగతంగా కూడా నా సహాయ సహకారాలు ఉంటాయని మంత్రి అన్నారు. ప్రజల సౌకర్యార్థం బషీరాబాద్ మండలం నవల్గా నుండి కొడంగల్ వరకు అదేవిధంగా జీవంగి- మంతటి రోడ్డు సౌకర్యం ద్వారా ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఇలాంటి రోడ్ల నిర్మాణాలకు తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

మంత్రి పర్యటన భాగంగాబషీరాబాద్ మండలం జీవన్గి పంచాయతీ పరిధిలో కాగ్నా నదిపై 8 కోట్ల 74 లక్షలతో చేపట్టే చెక్ డ్యాము శంకుస్థాపన,తాండూర్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో రూపాయలు 9 కోట్ల 20 లక్షలతో నిర్మించిన బ్రిడ్జిని, కాగ్నా నదిపై 16 కోట్ల 80 లక్షల రూపాయలతో నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించడం జరిగింది.యాలాల్ మండలం దేవనూర్- నాగసముందర్ గ్రామాల మధ్య 8 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న చెక్ డ్యాం శంకుస్థాపన అలాగే 14 కోట్లతో నిర్మించనున్న అడల్పూర్ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.అదేవిధంగా పెద్దేముల్ మండలం కందనెల్లిలో 21 కోట్ల 38 లక్షల రూపాయలతో నిర్మించిన బ్రిడ్జిని ,5 కోట్ల 10 లక్షలతో నిర్మించిన మరో బ్రిడ్జితో పాటు అలాగే మన్సాన్ పల్లి గ్రామంలో 10 కోట్ల 20 లక్షల రూపాయలతో నిర్మించిన రెండు బ్రిడ్జిలను ప్రారంభించడంతో పాటు అదే గ్రామంలో 8 కోట్ల 86 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న చెక్ డ్యామ్ ను

మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ కుమార్ గౌడ్, జడ్పిటిసిలు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ కరుణ, స్థానిక సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.








# రాష్ట్రస్థాయి ఓటరు అవగాహన పోటీ కోసం జిల్లా విద్యార్థుల ఎంపిక

## జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా అక్టోబర్ 4 జనవాహిని ప్రతినిధి :- స్వీప్ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులకు ఓటరు అవగాహన పై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులను సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడానికి పంపించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు.ఈనెల 5న హైదరాబాద్ లోని గచ్చిబౌలిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా విద్యార్థులు విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదిస్తూ వారిని పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కృష్ణన్, డిటిడిఓ కోటాజి తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు పై చైతన్యపరిచిన విద్యార్థులకు నగదు బహుమతి

## వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్




వికారాబాద్ జిల్లా అక్టోబర్ 4 జనవాహిని ప్రతినిధి :- ఓటరు అవగాహన (స్వీప్) కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో వివిధ కళాశాలల్లో విద్యార్థులకు ఓటరు అవగాహన పై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన 150 స్కిట్ లను రాష్ట్ర ఎన్నికల అధికారికి పంపించడం జరిగిందని అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజీ, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ గార్ల ఆధ్వర్యంలో

స్వీప్ కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా ఓటర్ అవగాహన కొరకై నిర్వహించిన కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఓటర్ అవగాహన కొరకై ఓటర్లను చైతన్యవంతం చేయడం కోసం దాదాపు అన్ని పాఠశాలల నుండి 150 పైన స్కిట్ లను రాష్ట్ర ఎన్నికల అధికారికి పంపడం జరిగినదని అన్నారు.అందులో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి, (గ్రామం,చౌడాపూర్, మండలం ప్రాథమిక ఉన్నత పాఠశాల కులకచ్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింధు జూనియర్ డిగ్రీ కళాశాల తాండూర్,%యా= జీఖ% గర్ల్స్ హై స్కూల్ వికారాబాద్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ వికారాబాద్ మండలం పాఠశాల నిలిచిందన్నారు.ఈ పాఠశాల విద్యార్థులు చేసిన స్కిట్ లు ఓటర్ లకు చైతన్యవంతం చేసే విధంగా ఉండడంతో ప్రథమ బహుమతి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ స్కిట్ లను ప్రత్యేకంగా అయన అభినందించారు. ఓటర్లను చైతన్య పరచే విధంగా ఉందని అన్నారు. అందుకు గాను వారు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో ట్రైనింగ్ కలెక్టర్ శ్రీ అమిత్ నారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంస పత్రాలు మరియు పది వేల రూపాయలు ప్రోత్సాహకం జిల్లా తరపున అందించడం జరిగినది.

# సింగరేణి సేవాసమితి ద్వారా నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయండి




పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- రామగుండం - 3%డ% అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో సింగరేణి సేవా సమితి ద్వారా 2023-24 సంవత్సరానికి గాను నిర్వహించే వివిధ రకాల కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆర్జీ3 జీఎం శ్రీ ఎన్. సుధాకర రావు, ఆర్జీ3 ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఎన్. అలివేణి - సుధాకరరావులు అన్నారు.బుధవారము సెంటినరీ కాలనీలోని సేవా భవనం నందు సేవా సభ్యులతో జరిగిన సమీక్ష సమావేశానికి జీఎం ఆర్జీ3 శ్రీ ఎన్. సుధాకర రావు, ఆర్జీ3 ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఎన్. అలివేణి- సుధాకరరావు లు ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం సెంటినరీ కాలనీ, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు వివిధ వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ ఇప్పించడం జరిగినదని, వారికి ఇటీవలే పరీక్షలు నిర్వహించడం జరిగినదని, అలాగే ఈ సంవత్సరం కూడా సింగరేణి సేవా సమితి ద్వారా ఉద్యోగుల కుటుంబ సభ్యులకు, మరియు పరిసర ప్రాంతాల నిరుద్యోగ మహిళలకు వివిధ రకాల ఉచిత ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,ఇట్టి కార్యక్రమాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హాజరైన సేవా సభ్యులు సేవా సెక్రెటరీగా శ్రీమతి కే .మల్లేశ్వరి , జాయింట్ సెక్రెటరీగా శ్రీమతి ఆర్. ఉమాదేవి లను ఎన్నుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గుర్రం శ్రీహరి, కమ్యూనికేషన్ సెల్ కో ఆర్డినేటర్ రాంచెట్టి లక్ష్మణ్, సేవా సమితి కోఆర్డినేటర్ బి. రాయమల్లు, సుధాకర్ లతోపాటు ఇతర సేవా సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

# ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయం....

## – విచారణ జరపాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది

### – కృష్ణమ్మ నీళ్లు ఇచ్చి రైతుల పాదాలు కడుగుతాం... – రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు

















వికారాబాద్ జిల్లా అక్టోబర్ 4 జనవాహిని ప్రతినిధి :– ఓటుకు నోటు కేసులో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ టి పి సి సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు బుధవారం కోస్గి కొడంగల్ నారాయణపేట మండలాల్లో జరిగిన బహిరంగ సభలో మంత్రి ప్రసంగించారు అనేక అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం శంకుస్థాపనలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై ఘాటైన విమర్శలు చేశారు ఓటుకు నోటు కేసు విచారణలో ఉందని ఆయన జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు ఈ విషయమై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఉదాహరణంగా చెప్పుకోవచ్చు అని అన్నారు ఓటుకు నోటు కేసు విచారణ జరపాలని సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చిందని అన్నారు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధిచేస్తలేడు అని అప్పటి టిఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డినిగెలిపించుకున్నారుటిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కోస్గిలో 50 పడకలు, మద్దూరులో 30 పడకల ఆస్పత్రిని నిర్మించామని అన్నారుపది సంవత్సరాలలో టిపిసిసి అధ్యక్షుడు

రేవంత్ రెడ్డి ఒక్క దవాఖన తేలేదని మంత్రి హరీష్ రావు విమర్శించారుఇప్పుడు మనకు మూడు ఆస్పత్రులు వచ్చాయి అన్నారుకాంగ్రెస్ హయాంలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అనే వారు ... ఇప్పుడు పోదాము పద బిడ్డ సర్కార్ దవాఖానకు అంటున్నారు ఎమ్మెల్యేగానరేందర్ రెడ్డి వచ్చాక ఇంటింటికీ నల్లా నీరు ఇచ్చి దాహం తీర్చమని అన్నారు.ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డి ఉంటే ఇంకా పదేండ్లు అయిన నీరు రాకపోయేది అని మంత్రి విమర్శించారుకృష్ణా జలాలు నార్లపూర్ రిజర్వాయర్ లోకి వచ్చాయి అని మంత్రి హరీష్ రావు తెలియజేశారుఇప్పుడు కూడా ఎమ్మెల్యేగా నరేందర్ రెడ్డిని గెలిపించండి కృష్ణమ్మ నీళ్లతో మీ పాదాలు తడుపుతాము అని మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారుసాగు నీరు కోసం పాలమూరు కాల్వలు తవ్వుతున్నాము అని వివరించారుఇప్పుడు మంచి నీరు వచ్చింది, తర్వాత సాగు నీరు వస్తది అని తెలియజేశారుదాంతో మనం వలస పోవాల్సిన ఆవాసరం లేదు అని అన్నారుమూడు గంటల కరెంట్ ఇస్తే మూడు ఎకరాలు ఎలా పారుతది అని మంత్రి హరీష్ రావు ప్రశ్నించారుమూడు గంటల కరెంట్ కావాలి అంటే ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డికి ఓటు వేయాలని వ్యంగ్యంగా అన్నారు24 గంటల కరెంట్, పాలమూరు నీరు కావాలి అంటే మరోసారి ఎమ్మెల్యేగా నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలి అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు టిపిసిసి అధ్యక్షుడురేవంత్ రెడ్డి కి ఓటేస్తే కైలాసంలో పెద్ద పాము మింగినట్టే అని ఆయన విమర్శించారుకాంగ్రెస్ అధికారంలో ఉన్న

కర్ణాటక లో ఆడపిల్ల పెండ్లికి పైసలు ఇస్తున్నరా అని ప్రశ్నించారుఅక్కడ మూడు రోజులకు ఒకసారి నల్లా వస్తది అని అన్నారుకర్ణాటక లో ఆరు వందల పెన్షన్ ఇస్తున్నారుమేము గెలిస్తే 4 వేలు ఇస్తాము అంటున్నారు.. గతంలో మీరే కదా అధికారంలో ఉన్నది అప్పుడు ఎందుకు ఇవ్వలేదు అని ఆయన ప్రశ్నించారుఅధికారంలో ఉన్న రాష్ట్రంలో ఇవ్వడం చాతకాదు..కానీ ఇప్పుడు ఇస్తారట అని అన్నారుబిజెపి లేచేది లేదు..కాంగ్రెస్ గెలిచేది లేదు మంత్రి హరీష్ రావు జోష్యం చెప్పారుమీ అందరికీ మేము తోడుగా ఉంటాముఇది వెనకబడ్డ ప్రాంతంఇక్కడకు కృష్ణా జలాలు తెచ్చే ప్రయత్నం ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్నారు అని మంత్రి హరీష్ రావు తెలియజేశారు ఓటుకు నోటు కేసులో టీపీసీసీ అధ్యక్షుడురేవంత్ రెడ్డి తప్పు చేసినవు విచారణ జరపాల్సిందే అని సుప్రీంకోర్టు నిన్న తీర్పునిచ్చింది.విచారణ అయ్యేది కాయం.. జైలుకు పోయేది కాయం.నారాయణ పెట్ లో మెడికల్ కాలేజీనీ ప్రారంభిస్తాం.అన్నారుమహిళల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టారని అన్నారుఆడపిల్లల కోసం కాలేజీలు, యునివర్సిటీ ఏర్పాటు చేశామని తెలియజేశారుమహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మా ప్రభుత్వం కృషి చేస్తుంది.త్వరలోనే మం మానిఫెస్టో వస్తుంది. అందులో మహిళలకు శుభవార్త ఉంటుంది అని మంత్రి హరీష్ రావు తెలియజేశారు ఈ సందర్భంగామంత్రి పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూవెనకబడిన కొడంగల్ కు పెద్ద ఎత్తున నిధులను కేటాయించారు సిఎం కేసీఆర్ అని అన్నారుఎమ్మెల్యే నరేందర్ రెడ్డి గెలిచాక ఇంకా చాలా నిధులు వచ్చాయి అన్నారుమోడీ వేస్తే వాళ్ళ నాయకులే రాలేదు.మూడోసారి కేసీఆర్ ని ముఖ్యమంత్రిని చేద్దాము అన్నారుకాంగ్రెస్, బిజెపి లను ఎవరు నమ్మొద్దు ప్రజలకు విజ్ఞప్తి చేశారుబండ మండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూగతంలో కొడంగల్ అంటే మీది వరంగలా...అనే వారు అన్నారుగతంలో ఎక్కడికైనా వెళ్దాము అంటే రోడ్ సౌకర్యం ఉండేది కాదు అన్నారుఎమ్మెల్యే నరేందర్ రెడ్డి మాట్లాడుతూఅభివృద్ధికి ఆమడ దూరంలో కొడంగల్ ఉండేది అన్నారుమన ప్రభుత్వం వచ్చాక

రెండు మునిసిపాలిటి లకు 90 కోట్ల నిధులతో అభివృద్ధి చేసాము అని వివరించారుమహ బూబ్ నగర్ చించోలి రోడు కోసం సిఎం కేసీఆర్ కేంద్ర మంత్రి నితిన్ ఘడ్కరి తో మాట్లాడారుకొస్గి మహబూబ్ నగర్ రోడ్ ను బాగు చేసుకున్నాము అన్నారుమాటలే కానీ చేతల్లో లోని వ్యక్తి రేవంత్ రెడ్డి అని విమర్శించారుఅమెరికాలో రైతులకు 3 గంటల కరెంట్ చాలు అన్నాడు..మనకు అలాంటి వారు కావాలా.. అని ప్రశ్నించారుకొస్గి రెవెన్యూ డివిజన్ గురించి సిఎం కేసీఆర్ కి వివరిస్తాము అన్నారుతండాలను గ్రామ పంచాయితీలుగా చేసుకున్నాము.నియోజక వర్గంలో ని ప్రతి తండాకు రోడ్లు వేసుకున్నాము అని ఆయన తెలియజేశారు.

# నేడు వికారాబాద్ కు కేటీఆర్ రాక....

- 90 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- భారీ జన సమీకరణకు ఏర్పాట్లు
- బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల్లో జోష్







వికారాబాద్ జిల్లా అక్టోబర్ 4 జనవాహిని ప్రతినిధి :– చెప్పేది లేదు... చేసి చూపిస్తాం... అంటూ బి ఆర్ ఎస్ పార్టీ కదం తొక్కుతుంది. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలతో ప్రజల మధ్యకు నాయకులు వెళుతున్నారు అందులో భాగంగానే వికారాబాద్ జిల్లాలో రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి రాష్ట్ర తారక రామారావు రాష్ట్ర పౌర సంబంధాలు భూగర్భవనరుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి వికారాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు చాలా కాలం తర్వాత జిల్లాకు ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రానున్నందున వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ భారీ ఏర్పాట్లు చేస్తున్నారు గురువారం మధ్యాహ్నం వరకు మంత్రి కేటీఆర్ వికారాబాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నారు వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్ లో మధ్యాహ్నం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు వికారాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 90 కోట్ల అంచనా వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు జరగనున్నాయి ముఖ్యంగా వికారాబాద్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేయనున్నారు ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే బి ఆర్ ఎస్ అగ్ర నేతలు మంత్రులు కేటీఆర్ హరీష్ రావు మహేందర్ రెడ్డి జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి మొన్న తాండూర్ నిన్న కోస్గి కొడంగల్ నారాయణపేట్ ఈరోజు వికారాబాద్ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ పర్యటించనున్నారు టిఆర్ఎస్ పార్టీ మాటల పార్టీ కాదని చేతల పార్టీ అని అనేక సంక్షేమాల పథకాలను ప్రజల ముందు ఉంచడానికి సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారు గత వారం రోజులుగా పండుగ వాతావరణంలో సంక్షేమ పథకాల కార్యక్రమం మండల వారీగా నిర్వహిస్తున్నారు దళిత బంధు రెండో విడత మంజూరు చేశారు.అంతేకాకుండా తాము అధికారంలోకి వస్తే చేసి చూపించే కొత్త పథకాలను ప్రజలకు ప్రయత్నం చేస్తున్నారు ఎన్నికల మేనిఫెస్టివలో అన్ని వర్గాలకు ఉపయోగపడే ఏ పార్టీ ఇప్పటివరకు అమలు చేయని కొత్త పథకాలను సభల ద్వారా ప్రజల ముందు ఉంచనున్నారు ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు మంచి వార్త అందిస్తారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు కోస్గి కొడంగల్ నారాయణపేట లో జరిగిన సభల్లో మాట్లాడుతూ ప్రజలకు సాంకేతాలు అందించారు గురువారం మంత్ర కేటీఆర్ వికారాబాద్ నియోజకవర్గంలో పర్యటిస్తున్నందున మంత్రి మరిన్ని పథకాల గురించి ప్రజలకు వివరించే అవకాశం ఉందని తెలుస్తుంది అంతే అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను గుర్తు చేసి పూర్తి చేసిన విషయమై ప్రజలకు వివరించి వికారాబాద్ అభివృద్ధి కోసం భారీగా నిధుల కేటాయింపు ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తుంది మంత్రి కేటీఆర్ నుంచి భారీగా నిధులు రాబట్టడానికి వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది ఈ విషయమై మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లి సభలో ఖచ్చితమైన ప్రకటన చేయించే అవకాశం ఉందని అంటున్నారు ఇప్పటికే ఎమ్మెల్యేగా గెలుపొందిన నుండి ఎన్నికలు వచ్చేవరకు ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రతిపక్షాలకు దడ పుట్టించే విధంగా ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ నుంచి రాష్ట్ర మంత్రుల వరకు నియోజకవర్గానికి నిధులు రాబట్టే ప్రయత్నంలో సఫలమయ్యారు అందులో భాగమే వికారాబాద్ మెడికల్ కాలేజీ బ్రిడ్జి నిర్మాణం ఆసుపత్రుల అధిక ఆధునికరణ కొత్త ఆసుపత్రుల మంజూరు వంటి అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయి ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందు నియోజకవర్గానికి మరిన్ని నిధులు రాబట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు నేడు మంత్రి కేటీఆర్ ప్రకటిస్తారని తెలుస్తుంది కాగా కేటీఆర్ బహిరంగ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ టిఆర్ఎస్ నాయకులు బహిరంగ సభకు భారీగా జనాలను సమీకరించడానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి 20 లక్షల చెక్కు అందజేత



పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :– ఆర్జీ–3 ఏరియాలోని సిహెచ్ పి నందు వెల్డర్ గా విధులు నిర్వహిస్తూ ఫిబ్రవరి నెలలో ప్రమాదవశాత్తు మృతి చెందిన బట్టి జయంత్ సతీమణి శ్రీమతి సాహిత్య కు బుధవారం జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో 20 లక్షల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్ చెక్కును ఆర్జీ–3 ఏరియా జిఎం శ్రీ ఎన్. సుధాకర రావు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పి. ఎలీషా, ఎస్ ఓ టు జి ఎం డి. బైద్య , ఫైనాన్స్ ఎజిఎం పి. శ్రీనివాసులు, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, డివైపిఎం లు గుర్రం శ్రీహరి, వడ్లకొండ సునీల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుండె వ్యాధులపై జాగ్రత్తలు అవసర



పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :– సింగరేణి ఉద్యోగులు గుండె సంబంధిత వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలను పాటించాలని ఆర్జీ–3 జిఎం శ్రీ ఎన్. సుధాకర రావు అన్నారు. సెప్టెంబర్ 29 న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధ వారము జిఎం కార్యాలయము నందు జరిగిన అవగాహన కార్యక్రమము లో ముఖ్యఅతిథిగా జిఎం ఆర్జీ3 శ్రీ ఎన్. సుధాకర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని, నిత్యం వ్యాయామం చేస్తూ ఆహార నియమాలను పాటించాలని సూచించారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే .పద్మ గుండె వ్యాధుల పై వివరాలను తెలియజేస్తూ, అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏపీఏ ఇంచార్జ్ జిఎం డి. బైద్య, ఏరియా ఇంజనీర్ పి .ఎలీషా, ఫైనాన్స్ ఏజీఎం పి శ్రీనివాసులు, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి లతోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ వైపు వేగంగా అడుగులు

## రాజధానికి సమాయత్తం చేస్తున్న అధికారులు - దసరా నాటికి రాజధానిని మార్చే యోచనలో ఏర్పాట్లు



విశాఖపట్నం,అక్టోబర్4 రాష్ట్రంలో ఓ వైపు అరెస్టులు,కేసులు వంటి వాటితో విపక్షాలకు గుక్కతిప్పుకోకుండా చేస్తున్న సిఎం జగన్ తన ఎజెండాను అమలు చేసేలా పావులు కదుపుతున్నారు. విపక్షాల విమర్శలు, కేసులు ఎలా ఉన్నా ఆయన మాత్రం విశ్వాఖ వైపు అడుగులు వేస్తున్నారు. అక్కడ రాజధాని మార్పునకు సంబంధించిన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. విశాఖపట్నం నుంచి పరిపాలన సాగించేందుకు రుషికొండపై ఏర్పాట్లు చకచకా జరిగిపోతు న్నాయి. పర్యాటకశాఖ రిసార్టుల పేరుతో సీఎం కార్యాలయ భవనాలకు దాదాపు రూ.200 కోట్ల వరకూ నిధులు వెచ్చించారు. ప్రస్తుతానికి అవి పర్యాటక భవనాలేనని, పూర్తయ్యాక ప్రభుత్వం ఏ విధంగానైనా ఉపయోగించుకో వచ్చంటూ వైకాపా నేతలు ఇప్పటికే మీడియా సమావేశాల్లో చెప్పుకొచ్చారు. ఈ నెల 23, 24వ తేదీల్లో ముఖ్యమంత్రి విశాఖకు రానున్నారని, పరిపాలన ఇక్కడి నుంచే సాగుతుందని చెబుతున్నారు. రుషికొండ సమీపంలో రాజధాని హంగులు కనిపించేలా సుందరీకరణ పనులను ఇప్పటికే 'జి-20' సన్నాహక సదస్సు పేరుతో చేశారు. మిగిలిన పనులు ప్రస్తుతం పూర్తి చేయడంలో నిమగ్నమయ్యారు. సుమారు రూ.4.03 కోట్లతో రుషికొండ సమీపంలోని వైఎస్ఆర్ వ్యూపాయింట్‌కు వచ్చే సందర్శకుల వాహనాలు నిలపడానికి, అక్కడ ట్రాఫిక్ సమస్యల్లేకుండా రహదారి విస్తరణకు ప్రతిపాదించారు. తాజాగా దసరాకు విశాఖ ముఖ్యమంత్రి వస్తున్నారన్న హడావుడితో సీతకొండ వద్ద రహదారి విస్తరణకు కొండ భాగం తొలచి పనులు మొదలు పెట్టారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు రహదారి విభాగినిపై రూ.16 కోట్ల వ్యయంతో గ్రిల్స్ ప్రతిపాదించి పూర్తి చేస్తున్నారు. వీటితోపాటు తాజాగా నగరంలో 20 ప్రాంతాల్లో రహదారులు, కూడళ్ళను అభివృద్ధి చేసేందుకు రూ.160 కోట్లు జీవీఎంసీ సాధారణ నిధులు కేటాయించారు. విశాఖలో ఏర్పాట్లు కొలిక్కి వచ్చేదానిని బట్టి సీఎంవో కార్యాలయం పూజ ముహూర్తం ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది..రుషికొండలో పర్యావరణ అడ్డంకుల వల్ల శాశ్వత సబ్‌స్టేషన్ ఏర్పాటుకు వీల్లేదని, అందుకని కంటెయినర్ మోడల్‌లో ఏర్పాటు చేసి భూగర్భ కేబుల్‌తో అనుసంధానం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. రెండు నెలల క్రితం సుమారు రూ.7 కోట్లతో కంటెయినర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. సీఎం సన్నిహితుడైన విశ్వేశ్వరరెడ్డికి చెందిన
శిర్డీ సాయి ఎలక్ట్రికల్స్‌కు ఈ పనులు అప్పగించినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ పనులు తుదిదశకు చేరుకున్నాయి. మరోవైపు ఈపీడీసీఎల్ సొంతగా రూ.14.73 కోట్లతో 10.5 కి.మీ. మేర భూగర్భ కేబుల్ ఏర్పాటు చేసి దీనికి అనుసంధానం చేయనున్నట్లు తెలుస్తోంది. రుషికొండపై ఇప్పటికే రెండు భవనాలు పూర్తికాగా, రూ.19 కోట్లతో వేగంగా ఇంటీరియర్ పనులు, ఫర్నిచర్
ఏర్పాటు చేస్తున్నారు.ప్రధాన రహదారి నుంచి రుషికొండ చివరి వరకు 40 అడుగుల రోడ్డు పనులు పూర్తి చేశారు. తాజాగా రుషికొండ చుట్టూ ప్రహరీ నిర్మాణం, పచ్చదనం పెంపొందించడానికి పర్యాటకశాఖ రూ.12.50 కోట్లతో టెండర్లు ఆహ్వానించింది. రుషికొండ సమీపంలో ఓ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు ఇప్పటికే ప్రతిపాదించారు. కొన్ని రోజుల క్రితం సీఎంవో కార్యాలయ భద్రత బృందం ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రస్తుతం రుషికొండ సమీపంలో హడావుడి వాతావరణం నెలకొంది.

# గుంటూరు మిర్చియార్డులో కానరాని సందడి

## దేవృయ మిర్చికి తగ్గిన గిట్టుబాటు ధరలు

## వేచిచూసే ధోరణిలో మిర్చి రైతులు

గుంటూరు,అక్టోబర్4: ఏటా గుంటూరు మిర్చి యార్డు నుంచి భారీగా ఎగుమతులు జరుగుతున్నా ధరలు మాత్రం దక్కడం లేదని మిర్చి రైతులు వాపోతున్నారు. ఈ పాటికే యార్డులో లావాదేవీలు జరిగి ధరలు కూడా పెరిగేవి. అయితే ఇప్పుడు ఆ సందడి కనిపించడం లేదు. విదేశీ ఎగుమతులపై ఎక్కువగా ఆధారపడిన మిర్చియార్డులో గత నాలుగైదు నెలల నుంచి ఆశించిన స్థాయిలో ఎగుమతులు జరగడం లేదు. దీంతో ధరలు పెరగలేదు. దేశవ్యాప్తంగా మిర్చి పంట దెబ్బతింటున్నా గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో డిమాండ్ పెరగడం లేదు. ధర తక్కువగా ఉన్న కారణంగా రైతులు మిర్చియార్డుకు రావడం లేదు. నగదు అవసరం ఉన్న రైతులు మాత్రమే కొద్దికొద్దిగా శీతల గిడ్డంగుల నుంచి సరుకు తీ సి విక్రయిస్తున్నారు.
ఈ కారణంగా ప్రస్తుతం గుంటూరు చుట్టుపక్కల శీతల గిడ్డంగుల్లో 35లక్షలకు పైగా మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు వ్యాపారస్తులు చెబుతున్నారు. రాబోయే రెండు, మూడు నెలల్లో ఇవి విక్రయం జరగకపోతే జనవరి నుంచి వచ్చే కొత్త సరుకుతో ధర తగ్గుతుంది.రకాన్ని బట్టి మిర్చి క్వింటాల్‌కు రూ.20 వేల నుంచి రూ.24 వేల వరకు మాత్రమే ధర లభిస్తోంది. దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా మిర్చి ధర కనీసం రూ.27వేల నుంచి రూ.30వేల వరకు ఉంటుందని రైతులు, వర్తకులు అంచనా వేశారు. ఆ మేరకు ధరలు లేకపోవడంతో నిరాశతో ఉన్నారు. ముఖ్యంగా చైనా ఎగుమతులు 5నెలల నుంచి నిలిచిపోవడం మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఎప్పుడెప్పుడు చైనా ఆర్డర్స్ వస్తాయా అని ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ఇండోనేషియా, బంగ్లాదేశ్, శ్రీలంక, థాయ్‌లాండ్ నుంచి మాత్రమే అరకొరగా ఎగుమతుల ఆర్డర్స్ వస్తుండటంతో వాటి కోసం వ్యాపారస్తులు పోటీ పడుతున్నారు. ఏటా ఈ పాటికే చైనా దేశం నుంచి ఎగుమతి ఆర్డర్స్ ప్రారంభమై మార్కెట్‌లో డిమాండ్ ఉండేది. దాంతో ధర పెరిగేది. అయితే ఈ ఏడాది ఎగుమతుల ఆర్డర్స్ నిలిచిపోవడానికి కారణాలు తెలియడం లేదు. ఆ దేశంలో స్థానికంగా కొంత పంట వస్తుండటం కూడా ఈ పరిస్థితికి ఒక కారణంగా చెబుతున్నారు. చైనాలో ఆర్థిక మాంద్యం నెలకొనడం కూడా ఎగుమతులపై ప్రభావం చూపుతోంది.

# వజ్రాల వేటలో ప్రజలు

పల్నాడు,అక్టోబర్4 రంగు రాళ్లు, వజ్రాలు ఉన్నాయంటూ నరసరావుపేట మండలంలోని కేసానుపల్లికి జనం తరలివస్తున్నారు. గ్రామ పరిధిలోని నరసరావుపేట-చిలకలూరిపేట రోడ్డు పక్కన ఓ వెంచర్‌లో ఉన్న మట్టిలో వెతుకులాట ప్రారంభించారు. సమీప గ్రామాలతోపాటు గుంటూరు
నుండి కూడా పలువురు భోజనాల క్యారేజీలు తెచ్చుకుని మరీ వచ్చి ఎండనూ లెక్కచేయకుండా వెదుకుతూనే ఉన్నారు. వెతుకులాడే వారిలో విద్యావంతులూ ఉండడం గమనార్హం. మరోవైపు వెతుకులాట ప్రదేశంలో తినుబండారాల విక్రయమూ జోరుగా సాగుతోంది. సత్తెనపల్లి మండలంలోనూ కొద్ది రోజుల కిందట ఇదే తరహాలో వెదుకులాడిన విషయం తెలిసిందే.


# అమెరికా రాజకీయాల్లో పెను సంచలనం..

## - పదవి కోల్పోయిన స్పీకర్



వాషింగ్టన్,అక్టోబర్ 4: అమెరికా రాజకీయాల్లో మరో సంచలనం నమోదు అయ్యింది. ఊహించని రీతిలో యూఎస్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ స్పీకర్ మెక్‌కార్తి తన పదవిని కోల్పోయారు. ఆయనపై ప్రవేశపెట్టిన తీర్మానానికి సొంత పార్టీ రిపబ్లికన్ సభ్యులు మద్దతు ప్రకటించడం విశేషం. గత 234 ఏళ్లలో తొలిసారిగా స్పీకర్ ఓటింగ్ ద్వారా తొలగింపు పరిణామం చోటుచేసుకుంది.అధికార డెమొక్రట్స్‌కు సహకరిస్తున్నారనే ప్రధాన ఆరోపణపై రిపబ్లికన్లు ఆయనపై మంటతో ఉన్నారు. ఈ క్రమంలోనే డెమొక్రట్స్ ఆయనకు వ్యతిరేకంగా తీర్మానం ప్రవేశపెట్టారు. మంగళవారం జరిగిన ఓటింగ్‌లో తీర్మానానికి అనుకూలంగా 216 ఓట్లు వచ్చాయి. వ్యతిరేకంగా 210 ఓట్లు పడ్డాయి. ఎనిమిది మంది రిపబ్లికన్ రెబెల్స్ ఆయనకు వ్యతిరేకంగా ఓటేశారు.
మెక్‌కార్తి తీరు పట్ల రిపబ్లికన్లు చాలాకాలంగా అసంతృప్తితో ఉన్నారు. అధ్యక్షుడు జో బైడెన్‌పై అభిశంసన విచారణకు అనుమతి మంజూరు చేయడంలోనూ ఆయన అలసత్వం ప్రదర్శించడంపై రగిలిపోయారు. అయితే అధ్యక్ష ఎన్నికలు దగ్గరపడుతుండడం, ట్రంప్‌పై న్యాయపరమైన చిక్కులు తదితరాలతో సంయమనం పాటించారు. ఈ క్రమంలో.. ప్రభుత్వ షట్‌డౌన్‌ను నివారించడానికి నిధులను పాస్ చేయడానికి డెమొక్రాట్‌లపై ఆయన ఆధారపడటాన్ని రిపబ్లికన్లలో కొందరు సహించలేకపోయారు. ఓటింగ్‌లో వ్యతిరేకంగా ఓటేసి ప్రతీకారం తీర్చుకున్నారు.

# ఇటలీలో ఘోర రోడ ప్రమాదం.. 21 మంది దుర్మరణం



రోమ్, అక్టోబర్ 4 ఇటలీలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అతి వేగంతో వచ్చిన ఓ బస్సు బ్రిడ్జిపై నుంచి కింద పడిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పిల్లలు సహా 21 మంది అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. వెనీస్‌లోని చారిత్రక ప్రాంతాలను సందర్శించి మాంటేరా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం వెనీస్ నుంచి మాంటేరాకు బస్సు బయల్దేరింది. రాత్రి 7 :30 గంటల ప్రాంతంలో వెనీస్ బ్రిడ్జిపైకి రాగానే అదుపుతప్పిన బస్సు కిందపడిపోయింది. 50 అడుగుల ఎత్తులో నుంచి ఒక్కసారిగా ఎలక్ట్రిక్ వైర్లపై పడటంతో బస్సులో నుంచి మంటలు చెలరేగాయని అధికారులు వెల్లడించారు. బస్సు తగలబడటంతో అందులోని ప్రయాణికులకు కూడా మంటలు అంటుకున్నాయని తెలిపారు. ప్రమాద సమయంలో 40 మంది ప్రయాణికులు ఉండగా.. వారిలో ఇద్దరు పిల్లలు సహా 21 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో గాయపడినవారిని సహాయక సిబ్బంది స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే చాలామంది క్షతగాత్రులను కాలిపోయిన దశలోనే ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. దీంతో మరణాల సంఖ్య కూడా మరింత పెరిగే అవకాశం ఉంది. కాగా, ప్రమాదానికి ముందు బస్సు డ్రైవర్ అస్వస్థతకు గురై ఉంటారని వెన్నీస్ నగర కౌన్సిలర్ రెనాటో బోరాసో తెలిపారు.

# కెనడా దౌత్యవేత్తలకు భారత్ తాజా హెచ్చరిక



న్యూఢిల్లీ, అక్టోబర్ 4: కెనడా దౌత్యవేత్తలకు భారత్ మరో అల్టిమేటమ్ జారీ చేసింది. తమ దేశంలోని 41మంది దౌత్యవేత్తలను ఈ నెల 10లోగా ఉపసంహరించుకోవాలని ఆదేశించింది. లేకుంటే వారు తక్షణం ఆ హోదాను కోల్పోతారని హెచ్చరించింది. మనదేశంలో కెనడా దౌత్య వేత్తలు 60 మంది ఉన్నారు. ఖలిస్థాన్ ఉగ్రవాది నిజ్జర్ ఈ ఏడాది జూన్‌లో కెనడాలో హత్యకు గురయ్యారు. ఈ హత్య వెనుక భారత్ ఇంటిలిజెన్స్ ఏజెంట్ల పాత్ర ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర ఆరోపణ చేసిన క్రమంలో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

# అమెజాన్‌లో అంతు చిక్కని డాల్ఫిన్ల మృతదేహాలు



వాష్టింగ్టన్,అక్టోబర్ 4 అమెరికాలోని అమెజాన్ నదిలో ఇటీవల 120 డాల్ఫి న్‌ల మృతదే హాలు తేలుతూ కనిపించాయి. తీవ్ర మైన ఎం డవేడిమి కారణంగా డాల్ఫిన్లు చనిపోతున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ఇటీవల అమె జాన్ ఉప నదుల్లోని వేలాది డాల్ఫిన్లు నీటిలో ఆక్సిజన్ లేకపోవడం కారణంగానూ చనిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ నదుల్లో మిగిలి ఉన్న డాల్ఫిన్లను శివార్లలోని చెరువులకు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అమెజాన్ నదిలోని డాల్ఫిన్లు వాతావరణ మార్పులు, అధిక ఉష్ణోగ్రతలకు విలవిలలాడిపోతున్నాయి. వేడి కారణంగా నదులు ఎండిపోతుండటంతో డాల్ఫిన్ల మనుగడకు ముప్పు ఏర్పడింది. తక్కువ నీటి మట్టాలు, అధిక ఉష్ణోగ్రతలు మొదలైనవి నదిలోని నీరు గణనీయంగా వేడెక్కడానికి కారణంగా నిలుస్తున్నాయని పరిశోధకులు చెబుతున్నారు. ప్రాణాలు కోల్పోతున్న
చేపలలో పింక్ డాల్ఫిన్లు అధిక సంఖ్యలో ఉంటున్నాయి. ఇవి దక్షిణ అమెరికాలోని నదులలో మాత్రమే కనిపిస్తుంటాయి. బ్రెజిల్ సైన్స్ మినిస్ట్రీతో కలిసి పనిచేస్తున్న మామిరోవా ఇన్‌స్టిట్యూట్ ఇటీవల లేక్ టెఫేలో లెక్కకుమించిన డాల్ఫిన్ మృతదేహాలు కనిపించాయని తెలిపింది. వీటి మృతి వెనుక ఉన్న ఖచ్చితమైన కారణాన్ని కనుగొనేందుకు ప్రయత్నిస్తున్నామని మామిరోవా ఇన్సిట్యూట్ తెలిపింది. సీఎన్ఎన్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నదులలో మిగిలి ఉన్న డాల్ఫిన్‌లను శివార్లలోని మడుగులు, చెరువులకు తరలించడానికి ప్రయత్నాలు జరుగుతు న్నాయి. అయితే ఈ పని అంత సులభం కాదని, ఇలా చేస్తే వాటి మనుగడకే ముప్పు ఏర్పడుతుందని కొందరు శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

# చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై నిరసన వ్యక్తం చేస్తూ రెండవ రోజు దీక్ష చందా మధు (నియోజకవర్గ నాయకులు

)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం జనవాహిని వార్తా ప్రతినిధి :- తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు వి నిరసనగా జానంపేటలో రెండవ రోజు దీక్షల ప్రారంభించి సాయంత్రం విరమణ తర్వాత జానంపేటలో భారీ నిరసన ర్యాలీ చేపట్టడం జరిగినది.ఈ కార్యక్రమానికి ఇన్చార్జి మాధవి లత తో పాటు ములుగు ఇన్చార్జి ఏర్ల వెంకన్న పాల్గొన్నారు అలాగే ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చందా మధు ,సమితి సింగారం సర్పంచ్ బచ్చుల భారతి ,రాష్ట్ర నాయకులు పసునూరి సీతమ్మ ,చాలా శ్రీదేవి ,మేదరమెట్ల శ్రీనివాసరావు, పసునూరి కృష్ణ ,టిఎన్టియుసి కార్యదర్శి నాగేశ్వరరావు, సరిత, ములుగు టౌన్ అధ్యక్షులు అహ్మద్ అఖిల్, కొత్తూరు శ్రీనివాసరావు, ప్రతాపరెడ్డి, ఆంగోత్ హరీష్ ,తాతనేని శ్రీనివాసరావు ,ధర్మరాజు శంకర్ ,నరసమ్మ తదితరులు పాల్గొన్నారు పార్టీలకతీతంగా నాయకులు ప్రజలు నిరసన ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలపడం జరిగినది.

# రక్తదానం చేసే వారికి గుండెపోటు వచ్చే అవకాశాలు తక్కువ

## - రక్తదానం ప్రాణదానమే కాదు ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది

### ఐవిఎఫ్ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు...




కామారెడ్డి అక్టోబర్ 04 జనవాహిణి :- కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో అనీమియాతో బాధపడుతున్న లక్ష్మీ (32) మహిళకు ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో కామారెడ్డి పట్టణానికి చెందిన మురికి రాజు మానవతా దృక్పథంతో స్పందించి మొదటిసారి రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు పేర్కొన్నారు.చాలామంది రక్తదానం చేయాలంటే భయపడడం జరుగుతుందని, రక్తదానం చేస్తే బలహీనంగా అవుతాము అనే భావన సమాజంలో ఉన్నదని,కానీ ఎలాంటి అనారోగ్య సమస్యలు రక్తదానం చేయడం వల్ల రావని అన్నారు.చాలా రకాలైన పరిశోధనలు తరచుగా రక్తదానం చేసే వారికి గుండె పోటు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలియజేయడం జరిగిందని,రక్తదానం అంటే ప్రాణాలను కాపాడమే కాకుండా రక్తదానం చేసే వారి ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోగలుగుతారని ప్రతి ఒక్కరు జీవితంలో రక్తదానం చేయాలని,ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే రక్తదానం చేయగలుగుతామని అనారోగ్య పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు జీవితంలో రక్తదానం చేసే అవకాశాన్ని కోల్పోవడం జరుగుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని మానవతా దృక్పథంతో రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు.రక్తదాతకు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,జిల్లా కలెక్టర్,రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు జితేష్ వి పాటిల్ తరపున అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులు అశోక్ రెడ్డి మొదలగు వారు పాల్గొనడం జరిగింది. చైనాకు సమీపంలోని ఎల్లో సముద్ర జలాల్లో భారీగా అణు ప్రమాదం చోటు చేసుకొంది. చైనాకు చెందిన ఓ అణు సబ్‌మెరైన్ ఇక్కడ ఏర్పాటు చేసిన ఓ ఉచ్చులో చిక్కుకుపోయింది.ఫలితంగా డజన్ల సంఖ్యలో సబ్‌మెరైనర్ల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ఈ విషయాన్ని బ్రిటీష్ మీడియా సవివరంగా కథనాలు ప్రచురించింది. చైనా నోరు మెదపకపోవడంతో అణులీకులు ఏమైనా జరిగాయా? అనే విషయం వెల్లడి కావడంలేదు.చైనాకు చెందిన అణుశక్తి సబ్‌మెరైన్ '093-417' ఆగస్టు 21న ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో అందులో ఉన్న 55 మంది సబ్‌మెరైనర్ల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ఆగస్టులోనే ఈ ప్రమాదం జరిగినా.. చైనా ఇప్పటి వరకు నోరు మెదపలేదు. తాజాగా బ్రిటన్ ఇంటెలిజెన్స్ వర్గాల రిపోర్టుల ఆధారంగా 'డైలీ మెయిల్' బాంబులాంటి కథనాన్ని ప్రచురించింది. దీంతోపాటు ఆగస్టులోనే అమెరికా నౌకాదళ నిపుణులు ఈ సబ్‌మెరైన్ ప్రమాదం గురించి చెప్పగా.. అప్పట్లో తైవాన్, చైనా రెండూ ఈ ప్రచారాన్ని తోసిపుచ్చాయి. కానీ, తాజాగా బ్రిటన్ సబ్‌మెరైనర్లు కూడా ఈ ప్రమాదం విషయాన్ని ధ్రువీకరించారు.

# సంపాదకీయం

## అడవుల ధ్వంసంతో జంతుజాలానికి ముప్పు

పర్యావరణానికి కలిగే అపార నష్టంతోబాటు ఆ అడవుల మీద ఆధారపడి తమ జీవనాన్ని కొనసాగిస్తున్న గిరిజనలు అభివృద్ధి గురించి కేంద్రం, రాష్ట్రాలు పెద్దగా పట్టించుకోవడం లేదు. అటవీ సంపదదతో పాటు, జంతు సంపదా హరించుకు పోతోంది. పులుల సంఖ్యను వేళ్ల మీద లెఉక్కపెట్టాల్సి వస్తోంది.పర్యావరణ విధ్వంసంతో పాటు, వన్యప్రాణులకు ఆవాసం లేకుండా చేయడం వల్ల జంతువులు అన్నవి లేకుండా పోతున్నాయి. అడవుల్లో చిన్న తరహా అటవీ ఉత్పత్తులను సేకరించి తమ జీవనాన్ని వెళ్ళదీస్తున్న చాలామంది పర్యావరణ విధ్వంసంతో హడలిపోతున్నారు. అడవులు ధ్వంసం అయితే వారి జీవనోపాధి ఏమౌతుందన్న విషయాలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. వారికి ప్రభుత్వం ఏ ప్రత్యామ్నాయాన్నీ చూపించకుండా అడవులను ధ్వంసం చేయడానికి అనుమతిస్తే అది వారందరి జీవితాలనూ నాశనం చేయడమే




ఔతుంది. ఉమ్మడి సంపదను కొందరు కొల్లగొట్టి తమ స్వప్రయోజనాలకు వాడుకుంటున్న ఫలితంగా అనేకుల జీవితాలు విధ్వంసం అవుతున్నాయి. పలు దళిత, గిరిజన సంఘాలు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదు. అటవీ భూములను ప్రైవేటీకరించే ఈ ప్రయత్నం ఒక పెద్ద సవాలును ముందుకు తెచ్చింది. అది కేవలం అడవీ భూములకు సంబంధించినదే కాదు, మొత్తం భూమికి సంబంధిం చినది. మన దేశంలో భూమి కొరత చాలా ఉంది. అంతే కాదు, ఆ కొరతను భర్తీ చేయడం కూడా అసాధ్యం. అటువంటప్పుడు ఆ పరిమితమైన భూమిని ఏ విధంగా వినియోగిస్తున్నారు అనేది ముఖ్యం. ఇదే క్రమంలో పర్యావరణ పరిరక్షణకు అడవులను, కొండలను కాపాడుకుంటూనే జంత సంరక్షణకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఉపాధి, ఆహార భద్రత, తదితర సామాజిక లక్ష్యాలపై ప్రభావం చూపకుండా ముందుకు సాగాల్సి ఉంది. భూ వినియోగాన్ని మాత్రం సామాజికంగా నియంత్రించాల్సిందే. వరిసాగులో ఉన్న భూములను ఇతరత్రా వినియోగించడాన్ని నియంత్రిస్తూ కేరళ రాష్ట్రంలో చేసిన చట్టం కొంత ఆలచించేదిగా ఉంది. భూమి చేతులు మారాక దాని వినియోగం మారితే అనర్థాలు తప్పవు. పంట పొలంగా ఉన్నది కాస్తా ఇళ్ళ నిర్మాణానికో, ఫ్యాక్టరీ కట్టడానికో ఉపయోగిస్తే భూమి ప్రయోజనం దెబ్బతినగలదు. ఇలాచేస్తూ పోతే తినడానికి అవసరమైన పంటలను కూడా పండించలేని విధంగా భూముల సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంని గుర్తించాలి. 1996లో సుప్రీం కోర్టు అటవీ భూములను వేరే విధంగా వినియోగించడాన్ని నిరోధిస్తూ తీర్పు చెప్పింది. పర్యావరణ రక్షణ దృష్ట్యా, స్వేచ్ఛా మార్కెట్ కార్యకలాపాలను నియంత్రిం చడం అవసరం. దేశ ప్రయోజనాలను కాపాడాలంటే ప్రైవేట్ కార్పొరేట్ల ప్రయోజనాలను నియంత్రించా ల్సిందే. ప్రస్తుతం మన దేశంలో భూ వినియోగం విషయంలో ప్రైవేట్ కార్పొరేట్ల ప్రయోజనాలు సామాజిక ప్రయోజనాలకు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాయి. ఇప్పుడు రియల్ ఎస్టేట్ మార్కెట్ అవసరాల కోసం, గోల్ఫ్ కోర్సుల కోసం చాలా ఎక్కువమంది పేదలు నివసిస్తున్న భూములను ఖాళీ చేయిస్తున్నారు. స్వల్ప సంఖ్యలో ఉండేవారికోసం అధిక సంఖ్యాకుల ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నారు. ఇటీవల పట్టణీకరణ కారణంగా వ్యవసాయ పొలాలన్నీ రియల్ వెంచర్లుగా మారుతున్నాయి. ఇద్దరు వ్యక్తుల మధ్య భూ లావాదేవీ జరిగినప్పుడు దానిని కొనేవారు సామాజికంగా ఆమోదయోగ్యమైన రీతిలోనే వినియోగించాలన్న షరతును విధించడం వల్ల కొంత ప్రయోజనం సాధించవచ్చు. భూమితో సహా అన్ని సంపదలూ సమిష్టిగా హరించుకుపోతున్నా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. చిన్న చిన్న రైతుల చేతుల్లో ఉండే భూమి కాస్తా కొద్దిమంది కార్పొరేట్ల హసతగం అవుతోంది. రియల్ ఎస్టేట్ రంగంలో, ఇతర రంగాలలో ఉన్న కార్పొరేట్లు ప్రాజెక్టులు చేపట్టి లాభాలను పిండుకోవడం కోసం దేశంలోని విస్తారమైన అటవీ ప్రాంతాలను నాశనం చేస్తున్నారు. దీంతో భవిష్యత్ తరాలకు అడవులు లేకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. మనదగ్గర జంతుజాలం అంతరించి పోతోంది. ఎక్కడి నుంచో చీతాలను తెచ్చి పెంచుకునే దుస్థితి ఏర్పడింది. అయినా అవికూడా ఇక్కడ మనుగడ సాగించలేకపోయాయి. ఈ అనర్థాలు పోవాలంటే అడవుల విధ్వంసాన్ని ఆపాలి.

కొండలను నరికి వేయడంపై యుద్ధం చేయాలి. అటవీ సంరక్షణ చట్టానికి పదును పెట్టాలి. కొన్ని అటవీ ప్రాంతాలను ఇకముందు అడవులుగా పరిగణించకుండా చేస్తున్నా యత్నాలకు అడ్డుకట్టవేసి అటవీ సంరక్షణ చట్టం కోరలు పెంచాలి. 1996లో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పు ప్రకారం అటవీ ప్రాంతంగా ఉన్న భూమిని, అది ఎవరి స్వాధీనంలో ఉన్నప్పటికీ, దానిని ప్రభుత్వ రికార్డుల్లో అటవీ ప్రాంతంగా నమోదు చేయకపోయినప్పటికీ, ప్రభుత్వం సంరక్షించాల్సిందే. అటవీ ప్రాంతాలను నమోదు చేయడంలో ప్రభుత్వ రికార్డులు ఘోరంగా ఉన్నాయి. అడవి అనే నిర్వచనమే చాలా అస్పష్టంగా ఉంది. ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంది. అందువలన సుప్రీం కోర్టు ప్రతీ రాష్ట్రంలోనూ ఒక నిపుణుల కమిటీని నియమించాలని, రికార్డుల్లో లేని అన్ని అటవీ ప్రాంతాలనూ గుర్తించాలని, వాటన్నింటికీ అధికారికంగా అటవీ ప్రాంతాలుగా గుర్తింపునివ్వాలని, అప్పుడే వాటిని చట్ట ప్రకారం సంరక్షించడం సాధ్యపడుతుందని ఆ తీర్పులో ఆదేశించింది.

# తెలంగాణలో ఎన్నికల హడావిడి

- ఏ క్షణంలో అయినా ఎన్నికల ప్రకటన
- వరుస పర్యటనలతో జోరు పెంచిన మోడీ
- ప్రచారంలో అన్ని పార్టీల దూకుడు




హైదరాబాద్,అక్టోబర్4:రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. జమిలి వెనక్కి పోవడంతో ఇక యధావిధిగా ఎన్నికలు ఖాయమని ప్రధాని పర్యటన, ఎన్నికల బృందం పర్యటనలు, అధికారుల హడావిడి స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఎన్నికలపై కొంత అస్పష్టత ఉన్నా.. అనుమా నలు తొలగినట్లేనని భావించాలి.అసెంబ్లీ ఎలక్షన్ షెడ్యూల్‌కు టైం దగ్గర పడిందనే సంకేతాలు వస్తున్నాయి. అక్టోబర్ 6వ తేదీ నుంచి 10వ తేదీలోగా ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యే చాన్స్ ఉందని అంటున్నారు. ప్రభుత్వ అధికారులు కూడా అదే డెడ్‌లైన్ పెట్టుకుని పెండింగ్ పనులు పూర్తి చేసుకుం టున్నారు. దీంతో డెడ్‌లైన్లు పెట్టుకుని మరీ ప్రభుత్వ కార్యక్రమాలను చేపడుతున్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల నేపథ్యంలో మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లోనే మకాం వేశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, శంకుస్థాపనల్లో పాల్గొంటున్నారు. అక్టోబర్ మొదటి వారం ముగిసేలోపే ప్రభుత్వానికి సంబంధించిన అన్ని పనులను సర్దేయాలని పెద్దల నుంచి మంత్రులకు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తెలుస్తున్నది. మరోవైపు కేంద్రం కూడా తెలంగాణపై బిజెపి జోరు పెంచింది. మహబూబ్‌నగర్,నిజామాబాద్‌లు వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ పలు అభివృద్ధి కార్యక్రమా లను ప్రారంభించారు. ఎన్నికలు జరగనున్న నాలుగు రాష్ట్రాల్లో ఈసీ బృందం ఇప్పటికే పర్యటించింది. చివరగా రాష్ట్రానికి వస్తున్నది. రాష్ట్రంలో మూడు రోజుల పాటు అంటే ఐదో తేదీ దాకా ఈసీ బృందం పర్యటించనుంది. సీఎస్, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో సమావేశమై ఎన్నికల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకో నున్నారు. ఐదో తేదీ సాయంత్రమే ఈసీ బృందం ఢిల్లీకి తిరిగి వెళ్లనుంది. 6వ తేదీన శుక్రవారం ఫుల్ కమిషన్ ప్రత్యేకంగా సమావేశమై 5 రాష్ట్రాలకు షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఒకవేళ ఆ రోజు కుదరకపోతే 10వ తేదీలోగా ఎప్పుడైనా ప్రకటిస్తారని అంటున్నారు. ఎన్నికలకు రెడీగా ఉన్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కూడా ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ లెక్కన నవంబర్ చివరలో తెలంగాణ అసెంబ్లీకి పోలింగ్ జరిగే చాన్స్ ఉన్నదని తెలుస్తున్నది. లేదా డిసెంబర్ తొలివారంలో జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో బిఆర్‌ఎస్‌లో హడావిడి పెరిగింది. అధికార బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు తమ నియోజకవర్గాన్ని మొత్తం చుట్టేస్తున్నారు. రోజుకు ఒకటి, రెండు మండలాలు, ఐదారు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. కల్యాణలక్ష్మి చెక్కులు, గృహలక్ష్మి లేఖలు పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వానికి సంబంధించిన అనేక కార్యక్రమాలను త్వరగా పూర్తి చేస్తున్నారు. మంత్రులు కూడా ఎవరూ హైదరాబాద్‌కు రావడం లేదు. తప్పనిసరి అయితేనే వచ్చి.. మళ్లీ నియోజక వర్గానికి వెళ్లిపోతున్నారు. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులకు మాత్రం రాష్ట్రం మొత్తం పర్యటించి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని, దీంతో వాళ్లు సుడిగాలి పర్యటనలు చేస్తున్నారని నేతలు చెబుతున్నారు. ఇదే క్రమంలో బండి సంజయ్ మార్పుతో వచ్చిన నష్టాన్ని పూడ్చుకుని బిఆర్‌ఎస్‌తో ఎలాంటి లోపాయకారి ఒప్పందం లేదన్న రీతిలో బిజెపి ప్రకటనలు గుప్పిస్తోంది. ప్రధాని మోడీ పర్యటనలో చేసిన ప్రకటనలే ఇందుకు నిదర్శనం. బిఆర్‌ఎస్ ఎన్డీఎలో చేరుతానన్నా దూరం పెట్టామని ప్రధాని స్వయంగా పప్రకటించారు. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కార్యాచరణకు బీజేపీ శ్రీకారం చుట్టింది. ప్రధాని రెండు సభలతో పార్టీ కేడర్‌లో జోష్ పెరిగింది. ప్రధాన మంత్రి పసుపుబోర్డు, గిరిజన యూనివర్సిటీ ని ప్రకటించడం బాగా కలిసి వస్తుందని కమలనాథులు భావిస్తున్నారు. పీఎం ప్రకటన నిజామాబాద్, ములుగు జిల్లాల్లో జోష్ నింపింది. ఇదే అదనుగా ప్రధాని చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తున్నారు. నిజామాబాద్ లో పసుపు రైతులతో కలిసి ఎంపీ అర్వింద్ భారీ ర్యాలీ నిర్వహించడం విశేషం. మోదీ నిజామాబాద్ ఇందూరు ప్రజాగర్జన సభలో కాంగ్రెస్,బిఆర్‌ఎస్‌లపై విమర్శలు గుప్పించారు. త్వరలోనే నిర్మల్, కరీంనగర్ లలో ప్రధానమంత్రి సభలకు ఏర్పాట్లు చేస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర నాయకత్వం చెబుతోంది.బీజేపీ,బీఆర్‌ఎస్ ఒక్కటేనంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని ప్రధాని తిప్పికొట్టారు.. మరింత మంది జాతీయ నాయకులు తెలంగాణలో పర్యటించేలా బీజేపీ రాష్ట్ర నాయకత్వం కార్యాచరణను సిద్ధం చేస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈ నెల 6న హైదరాబాద్‌కు రానున్నారు. ఎన్నికలకు సన్నద్ధం చేయడంతోపాటు గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలను చర్చించడమే లక్ష్యంగా ఆయన పర్యటన సాగనుంది. ఆ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ నిర్మల్, కరీంనగర్ లలో జరిగే సభల్లో పాల్గొంటారు. 10 వ తేదీన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాష్ట్రంలో పర్యటించనున్నారు. పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు తెలంగాణకు చుట్టుపక్కల ఉన్న కర్నాటక, మహారాష్ట్ర, ఏపీకి చెందిన పార్టీ జాతీయ నాయకులను, ఎంపీలు, ఎమ్మెల్యేలను రాష్ట్రానికి తీసుకొచ్చిన ప్రచారం చేయించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు.. వాటిలో కేంద్ర వాటాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఉపయుక్తంగా ఉంటాయని భావిస్తోంది. ప్రధానంగా బీజేపీ, బీఆర్‌ఎస్ ఒక్కటేనంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారానికి చెక్ పెట్టే చర్యలపై దృష్టి సారిందించింది. సీఎం కేసీఆర్ పై.. సర్కారు అవినీతిపై ప్రధాని మోడీ పదునైన విమర్శనాస్త్రాలు సంధించారు. కుటుంబ పాలనను అంతమొందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్‌కు బీజేపీ మాత్రమే ప్రత్యామ్నా యమనే వాదనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు అస్త్రాలు సిద్ధం చేసకున్నది. మొత్తంగా బిజెపి, బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు ఎవరికి వారు గెలుపు ధీమాతో ఎన్నికల ప్రచారంలో దూకుతున్నారు.

# ప్రచారంలో ఆ ఇద్దరే దూకుడు

- కెటివార్,హరీష్‌ల ప్రచారంలో విమర్శలు
- బిజెపి, కాంగ్రెస్‌లు లక్ష్యంగా ఎత్తిపొడుపులు

హైదరాబాద్,అక్టోబర్4 తెలంగాణలో బిఆర్‌ఎస్ దూకుడు పెంచింది. ముఖ్యంగా మంత్రులు కెటిఆర్,హరీష్ రావులు చెరోవైపు నరుక్కుంటూ వస్తున్నారు. వీరిద్దరు మాత్రమే స్టార్ కాంపెయినర్లలా జిల్లాలు చుడుతున్నారు. బిజెపి, కాంగ్రెస్ విధానాలను తూర్పారా పడుతున్నారు. వీరు ఆయా జిల్లాల్లో నిర్వహించిన సమావేశాలు, పర్యటనలు గులాబీ శ్రేణుల్లో జోష్‌ను నింపింది. ఇప్పటికే పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కేటీఆర్ పర్యటించారు. అడుగడునా అభివృద్ధి పనులు, శంఖుస్థాపనలు, సం క్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ మంత్రి కేటీఆర్ హుషారుగా పర్యటన చేశారు. మంత్రి కేటీఆర్ పర్యటన, నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లు పార్టీ శ్రే ణులతో పాటు ప్రజల్లో హుషారును నింపింది. కోట్ల నిధుల అభివృద్ధి పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇకపోతే మంత్రి కేటీఆర్ ఎక్కడకు వెళ్లినా పర్యటనకు ఎలాంటి ఆటంకం కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో పోలీసులు బందోబస్తు చర్యలు చేపడుతున్నారు. కేటీఆర్ పర్యటన ముగిసే వరకు ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ మోసాలకు ప్రజలు గురికా వద్దన్నారు. దశాబ్దాల కాలం పాటు కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించే ఆరు గ్యారెంటీలకు ఆగమైదామా లేక అభివృద్ధి గురించి ఆలోచిద్దామా ప్రజలు తేల్చుకోవాలని అన్నారు. నమో నమో అంటే నమ్మించి మోసం చేయడమే బీజేపీ పనిగా పెట్టుకుందని విమర్శించారు. జన్‌ధన్ ఖాతాలో



15 లక్షలు నగదు జమ, 2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ఉన్నాయో ప్రధాని నరేంద్ర మోదీ చెప్పాలన్నారు. ఈ ప్రాంతంలో గుండు, అరగుండు గురించి తాను చెప్పేదేమి లేదని, రాబోవు ఎన్నికల్లో వారికి అర సున్న ఓటు వేస్తే చాలని ఆయన చమత్కరించారు.

# ఎప్పు డైనా ఎన్నికల షెడ్యూల్

- జిల్లాల్లో బిజీగా బిఆర్‌ఎస్ నేతలు
- అభివృద్ధి కార్యక్రమాలతో మంత్రుల బిజీ

హైదరాబాద్,అక్టోబర్4(: ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా రావచ్చున్న యోచనలో మంత్రులు, ఎమ్మెల్యేలు బిజీగా ఉన్నారు. తమ నియోజక వర్గాల్లో సుడిగాల పర్యటనలు చేస్తున్నారు. అనేక కార్యక్రమాలను చకచకా పూర్తి చేస్తున్నారు. మంత్రులు సొంత నియోజకవ ర్గాలు వీడి బయటకు రావట్లేదు. అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గ్రామాల్లో అప్పుడే ప్రచారహోరును చేపట్టారు. మేళతాళాలు, జులూస్‌లు మొదలయ్యాయి. అభ్యర్థుల ప్రకటన తర్వాత పూర్తిగా సొంత నియోజకవర్గాలకే పరిమిత మయ్యారు. ఎప్పుడో ఒకసారి తప్ప పక్క నియోజకవర్గాల వైపు కన్నెత్తి చూడటంలేదు. హైదరాబా ద్‌లోనూ అరుదుగానే కనిపిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలనే లక్ష్యంతో గ్రౌండ్‌లోనే పని చేసుకుంటున్నారు. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు జిల్లాల పర్యటనకు వెళ్తే తప్ప.. ఉమ్మడి జిల్లాల్లోనూ మంత్రులు కనిపించడంలేదు. తాను గట్టెక్కేందుకే ప్రాధాన్యమిస్తున్నారు. మంత్రి వర్గంలో సీఎం కేసీఆర్ సహా 18 మంది మంత్రులుండగా ఇందులో ముగ్గురు మండలి సభ్యులు. కేటీఆర్, హరీశ్ రావు మాత్రమే రాష్ట్రమంతా చుట్టేస్తున్నారు. మంత్రులు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పలు కార్యక్రమాలకు హాజరవుతున్నారు. వికారాబాద్ జిల్లా అభ్యర్థులను గెలిపించేం దుకు మహేందర్‌రెడ్డి పనిచేసున్నారు. ఆగస్టు 21న 115 మంది అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. దీనికంటే కొన్ని నెలల ముందు నుంచే మంత్రి పువ్వాడ అజయ్ ఖమ్మం సెగ్మెంట్ దాటి బయటకు రాలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఉండటంతోనే ఆయన నియోజకవర్గం వదిలి బయటకు రావడంలేదని సొంత పార్టీ నేతలు చెప్తున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా అభ్యర్థుల ప్రకటనకు ముందు నుంచే నియోజకవర్గంపై ఫోకస్ పెట్టారు. ప్రగతి భవన్‌లో ఎక్కువ.. నియోజకవర్గంలో ఎప్పుడో ఒకసారి కనిపించే మంత్రి ప్రశాంత్ రెడ్డి ఇప్పుడు బాల్కొండ సెగ్మెంట్‌కే పరిమితం అయ్యారు. పోయిన సారి స్వల్ప ఓట్లతో గెలిచిన కొప్పుల ఈశ్వర్ కూడా ధర్మపురి నియోజకవర్గం దాటి బయట అడుగు పెట్టడం లేదు. కరీంనగర్?కు గంగుల కమలాకర్, నిర్మల్‌కు ఇంద్రకరణ్ రెడ్డి, మహబూబ్‌నగర్?కు శ్రీనివాస్ గౌడ్ పరిమితం అయ్యారు. నిరంజన్ రెడ్డి కూడా తన నియోజకవర్గం వనపర్తిపైనే ఫోకస్ పెట్టారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి సైతం తమ నియోజకవర్గాల్లోనే ఎక్కువ టైమ్ గడుపుతున్నారు. ఉమ్మడి నల్గొండ రాజకీయాల్లో అన్నీ తానై పని చేసే మంత్రి జగదీశ్ రెడ్డి సూర్యాపేటకే ప్రాధాన్యత ఇస్తున్నారు. తన ముఖ్య అనుచరులు పార్టీకి దూరమవడం, జిల్లాలో కాంగ్రెస్ బలం పెరిగినట్టు సర్వే రిపోర్టులు చెప్తుండటంతో హ్యాట్రిక్ కొట్టాలని గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నగరంలో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ, గణేశ్ ఉత్సవాలు సహా ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటూనే సనత్‌నగర్‌పైనా ఫోకస్ పెట్టారు. మొత్తంగా మంత్రులు జిల్లాలు వీడడం లేదు. అలాగే ఎమ్మెల్యేలు కూడా తమ నియోజకవర్గాల్లో బిజీగా ఉంటున్నారు.

# భౌతిక శాస్త్రంలో ? ముగ్గురికి నోబెల్ !




స్టాక్‌హోం,అక్టోబర్ 4 భౌతిక శాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు ఈ ఏడాది నోబెల్ పురస్కారం లభించింది. అణువులు, పరమాణువుల్లోని ఎలక్ట్రాన్ల ప్రపంచాన్ని అన్వేషించేందుకు మానవాళికి కొత్త సాధనాలను అందజేసిన వారి ప్రయోగాలను గుర్తింపుగా ఈ బహుమతి లభించింది. భౌతిక శాస్త్రవేత్తలు పియర్రె అగొస్తిని, ఫెరెన్క్ క్రాయిస్జ్,

అన్నె హుయిలర్‌లకు నోబెల్ బహుమతిని ప్రకటిస్తున్నట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది. కాంతి తరంగాల ఆటో సెకండ్ పల్స్‌ను ఉత్పత్తి చేసే పరిశోధనలకు వీరికి ఈ పురస్కారం దక్కింది. ఆటో సెకండ్ అనేది చాలా స్వల్పమైనది, ఒక సెకనులో ఈ ఆటో సెకండ్లు చాలా వుంటాయి, విశ్వం ఆవిర్భవించినప్పటి నుండి ఇలాంటి సెకండ్లు చాలా వుంటాయి. అణువుల్లో, పరమాణువుల్లో ఏం జరుగుతుందో దృశ్యాలను చిత్రీకరించేందుకు కాంతి తరంగాలకు సంబంధించిన ఈ స్వల్ప పల్స్‌లను ఉపయోగిస్తారు. అనేక దశాబ్దాల పాటు వీరి పరిశోధన సాగింది. ఒక పదార్థంలో ఎలక్ట్రాన్లు ఎలా వ్యవహరిస్తాయో అర్థం చేసుకోవడానికి ఈ కొత్త సాంకేతికత చాలా కీలకమైనది.

# ఏటా ప్రపంచ జంతు దినోత్సవం

### వన్యప్రాణుల రక్షణెళి లక్ష్యంగా కార్యక్రమం

న్యూఢిల్లీ,అక్టోబర్4మనతో పాటు భూమ్మీద అనేక రకాల జంతువులు జీవిస్తున్నాయి. వాస్తవానికి మనుషుల కంటే ముందు నుంచే జంతువులు భూమిపై మనుగడ సాగిస్తున్నాయి. అయితే వాటి తర్వాత వచ్చిన మనుషులు మాత్రం జంతువులను వేటాడటంతో పాటు వాటి నివాసాలను సైతం ఆక్రమించుకుంటున్నారు. దీంతో వాటి మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. అలాంటి పరిస్థితులను నిరోధించడమే లక్ష్యంగా ఏటా అక్టోబర్ 4న 'ప్రపంచ జంతు దినోత్సవం' నిర్వహిస్తున్నారు. ఈసారి ఈ ప్రపంచ వేడుకలకు బ్రిటన్‌లోని నేచర్‌వాచ్ ఫౌండేషన్ అనే జంతు సంక్షేమ స్వచ్ఛంద సంస్థ నాయకత్వం వహిస్తుంది. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు ఏంటో తెలుసుకుందాం.ప్రపంచ జంతు దినోత్సవానికి చాలా ప్రాముఖ్యత ఉంది. జంతువుల సంరక్షణ పట్ల




సామాన్య ప్రజల్లో అవగాహన కల్పించడం, జంతు సంరక్షణ ప్రాముఖ్యత తెలియజేయడంలో ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది. చెట్లు నరికివేయడం, అడవుల విస్తీర్ణం తగ్గడం ద్వారా జంతువులు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. వీటిని అరికట్టాలంటే ప్రపంచవ్యాప్తంగా సమర్థవంతమైన జంతు నియంత్రణ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అవసరం. జంతువులకు సహజసిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవే ప్రధానం. ఈరోజును జంతు ప్రేమికుల దినోత్సవంగా కూడా పిలుస్తారు.




## ఇన్వెస్టర్ చనిపోతే, వారి షేర్లను కుటుంబ సభ్యులు క్లెయిమ్ చేయవచ్చా?

### సెబీ లేటెస్ట్ రూల్ ఇదే

ఏదైనా ఫైనాన్షియల్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లో చేసిన ఇన్వెస్ట్‌మెంట్లపై పెట్టుబడిదారులకు పూర్తి హక్కు ఉంటుంది. వారు హఠాత్తుగా మరణిస్తే, నామినీలకు ప్రయోజనాలు అందిస్తారు.అయితే చాలా సందర్భాల్లో మరణించిన వ్యక్తి పేరుతో ఉన్న షేర్లను యాక్సెస్ చేయడానికి కుటుంబ సభ్యులు లేదా నామినీలు కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలకు చెక్ పెట్టడానికి సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా కొత్త రూల్ తీసుకొచ్చింది. రిజిస్ట్రేషన్ ఏజెన్సీ ద్వారా పెట్టుబడిదారుడి మరణాన్ని రిపోర్ట్ చేయడానికి ఒక కొత్త మెకానిజాన్ని ప్రవేశపెట్టింది. ఇది 2024 జనవరి



1 నుంచి అమల్లోకి వస్తుంది. లేటెస్ట్ రూల్‌కి సంబంధించిన వివరాలు చూద్దాం. పెట్టుబడిదారుడి మరణాన్ని ఎవరు రిపోర్ట్ చేయవచ్చు?

# రూ. 20,000 కంటే తక్కువ ధరకే ఆపిల్ ఐప్యాడ్

## పండుగ సేల్ ఆఫర్

ఇ-కామర్స్ సైట్‌లో పండుగ సీజన్ సేల్ ప్రారంభం కానుంది. ఇందులో గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ అమెజాన్, బిగ్ బిలియన్ సేల్‌ను ఫ్లిప్‌కార్ట్ ప్రకటించింది.మీరు ఈ పండుగ పూట ఏవైనా వస్తువులు కొనుగోలు చేయాలనుకుంటే.. 60 నుండి 80 శాతం వరకు తగ్గింపు ఉంది. పండుగ సీజన్ సేల్‌లో, ఇ-కామర్స్ సైట్‌లపై డైరెక్ట్ డిస్కౌంట్‌లతో పాటు.. బ్యాంక్ డిస్కౌంట్‌లు, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లు, కూపన్‌లతో సహా అనేక ఇతర ఆఫర్‌లను కూడా పొందుతారు. మరోవైపు ఆపిల్ ఐప్యాడ్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్‌ల గురించి కొన్ని వివరాలు తెలిపారు. ఆపిల్ ఐప్యాడ్ రూ. 20 వేలకు పొందుతారని ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. ఐప్యాడ్ 9వ మోడల్.. అసలు ధర ఈ-కామర్స్ సైట్‌లో దాదాపు రూ. 30,990 నుండి రూ. 33,990 ఉంది. ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్‌లో బిగ్ బిలియన్ డే సేల్‌లో ఆపిల్ ఐప్యాడ్‌ను కేవలం రూ. 20,000కే కొనుగోలు చేయవచ్చు. ఇక ఫీచర్లు విషయానికొస్తే.. %ూా%13 బయోనిక్, 64%+దీ% ఇంటర్నెల్ స్టోరేజ్ కలిగి ఉంది. ఇది కొద్దిగా మందపాటి బెజెల్స్‌తో వస్తుంది. 3.5 %ఎఎ% హెడ్‌ఫోన్ జాక్, ప్రీమియం మెటల్ బాడీని కలిగి ఉంది.

%ణవశ్రీప్తుఱ ాఱనబశీతీ ాశీశ్రీఱఎఎ ఋుంవ%: ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ అరెస్ట్



ఫీచర్లు
డిస్ ప్లే- 10.2 అంగుళాల రెటీనా, 2160ఐ1620 పిక్సెల్స్ రిజల్యూషన్, లైటింగ్ 500 నిట్స్
స్టోరేజ్- 64%+దీ/256+దీ
ఆపరేటింగ్ సిస్టమ్- 14
ప్రాసెసర్- 13 బయోనిక్
బ్యాక్ కెమెరా 8 మెగాపిక్సెల్
ఫ్రంట్ కెమెరా 12 మెగాపిక్సెల్
బ్యాటరీ 10 గంటల వరకు వీడియో స్ట్రీమింగ్
నెట్‌వర్క్ సెల్యులార్ డ్యూయల్ బ్యాండ్
బ్లూటూత్ వెర్షన్- 4.2
బాక్స్?లో ఏమేమీ వస్తాయంటే లైట్నింగ్ టైప్-సి కేబుల్, యుఎస్‌బి టైప్-సి అడాప్టర్
: అన్నాడీఎంకే ఎన్డీయేతో ఎందుకు విడిపోయింది?.. పళనిస్వామి కీలక ప్రకటన 9 డిజైన్

ఈసారి డిజైన్, నిర్మాణ నాణ్యత గురించి మాట్లాడితే.. ఐప్యాడ్ 9 డిజైన్ ఐప్యాడ్ 8ని పోలి ఉంటుంది. ప్రతిసారీ వలే.. ఐప్యాడ్ బాడీ మెటల్ అల్యూమినియంతో తయారు చేయబడింది. ఐప్యాడ్ మొత్తం బరువు 498 గ్రాములు ఉంటుంది. డిస్ ప్లేలో హార్డ్ గ్లాస్ ప్రొటెక్షన్ ఉంది, అయితే ఆపిల్ గ్లాస్ గురించి అధికారిక సమాచారం ఇవ్వలేదు. ఐప్యాడ్ ఎత్తు, వెడల్పులో ఎటువంటి మార్పు లేదు. దీని పరిమాణం మునుపటి మోడల్ వలె ఉంటుంది.

# అంబానీతో జతకట్టిన యూకే ఫ్యాషన్ బ్రాండ్.. డీల్ వివరాలు..




అంబానీ నేతృత్వంలో నడుస్తున్న రిలయన్స్ రిటైల్ తన ఫ్యాషన్ వ్యాపారంపై భారీగా దృష్టి సారించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా అంబానీ కుమార్తె ఇషా బాధ్యతలు చేపట్టిన తర్వాత కంపెనీ విస్తరణ రాకెట్ వేగంతో కొనసాగుతోంది.ఈ క్రమంలో తాజాగా కష్టాల్లో ఉన్న యూకే ఫ్యాషన్ రిటైలర్ సూపర్‌డ్రీ ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ రిటైల్‌తో జాయింట్ వెంచర్‌ను ప్రకటించింది. సూపర్‌డ్రీ తన మేధో సంపత్తి ఆస్తులను రిలయన్స్ రిటైల్‌కు 48.27 మిలియన్ డాలర్లకు విక్రయించినట్లు రాయిటర్స్ నివేదించింది.

ప్రస్తుతం కంపెనీ మొత్తంగా 18,000 కంటే ఎక్కువ స్టోర్లను కలిగి ఉంది. తాజా డీల్ ద్వారా జాయింట్ వెంచర్‌లో సూపర్‌డ్రీ 24%, రిలయన్స్ రిటైల్ 76% వాటాలను కలిగి ఉంటాయని వెల్లడైంది.తాజా డీల్ ద్వారా రిలయన్స్ రిటైల్ ఇండియా, శ్రీలంక, బంగ్లాదేశ్‌లో బ్రాండ్ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. %ఖఖ% రిటైలర్ సూపర్‌డ్రీ హోల్‌సేల్ భాగస్వాముల నుంచి బలహీనమైన ఆర్డర్ల రాకతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇది కంపెనీ నిధులపై భారీ ప్రభావాన్ని చూపిందని వెల్లడైంది. రిలయన్స్ రిటైల్‌తో ఒప్పందం కాకుండా, సూపర్‌డ్రీ ఇతర ఒప్పందాలలో ఆగస్ట్‌లో హిల్కో క్యాపిటల్‌తో 25 మిలియన్ యూరోల సెకండరీ లెండింగ్ సదుపాయాన్ని కలిగి ఉంది. అలాగే బాంట్రీ బే క్యాపిటల్‌తో 80 మిలియన్ యూరోల ఒప్పందాన్ని కూడా కలిగి ఉంది.

ఆర్థిక గందరగోళ పరిస్థితులను ఎదుర్కొంటున్న ఈ ఏడాది ప్రారంభంలో కూడా షేర్ల విక్రయాల ద్వారా 12 మిలియన్ యూరోలను సేకరించిందని సమాచారం. తాజా జాయింట్ వెంటర్‌కి ముందర అంబానీకి చెందిన రిలయన్ రిటైల్ సెప్టెంబర్ ప్రారంభంలో బాలీవుడ్ నటి అలియా భట్-ప్రమోట్ చేసిన పిల్లలు, ప్రసూతి దుస్తుల బ్రాండ్ ఎడ్-ఎ-మమ్మాలో 51% వాటాతో జాయింట్ వెంచర్‌లోకి ప్రవేశించిన సంగతి తెలిసిందే. మొత్తానికి ఇషా అంబానీ రాకతో రిలయన్స్ రిటైల్ వ్యాపార ముఖ చిత్రం వేగంగా మారిపోతోంది.



## కాలిన గాయాలు త్వరగా నయమయ్యే టిప్స్?

కాలిన గాయాలను త్వరగా నయం చెయ్యాలంటే అలోవెరా జెల్ ని వాడండి.కలబందను కూలింగ్ కంప్రెస్‌గా ఉపయోగించడం వల్ల కాలిన గాయాలను ఎదుర్కోవడంలో ఇది సహాయపడుతుంది.
ఎందుకంటే ఇది బాగా తెలిసిన శీతలీకరణ, గాయం నయం చేసే ఔషధం. తాజా కలబంద జెల్‌ను ప్రభావిత ప్రాంతానికి అప్లై చేసి, ఆపై సుమారు 30 నిమిషాల పాటు అలాగే ఉంచాలి.మంటను తగ్గించడానికి ఈ విధానాన్ని రోజుకు చాలాసార్లు కాలిన గాయంపై అప్లై చేయడం వల్ల ఖచ్చితంగా మంచి ఉపశమనం ఉంటుంది.అలాగే కొబ్బరి నూనె దాని తేమ, యాంటీ బాక్టీరియల్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. కాలిన గాయాలను నయం చేయడానికి దీన్ని మంచి ఔషధంగా భావిస్తారు. ఎందుకంటే ఇది చర్మం-శీతలీకరణ లక్షణాలను కలిగి ఉంది. నొప్పి ఇంకా మంటను తగ్గించడంలో కూడా సహాయపడుతుందని ఆరోగ్య నిపుణులు వివరిస్తున్నారు. కొబ్బరి నూనెను ప్రభావిత ప్రాంతంలో అప్లై చేసి కొంత సమయం పాటు వదిలివేస్తే మంచి ఫలితం ఉంటుంది.యాంటీబయాటిక్ లక్షణాలతో నిండిన పసుపు సహజ నివారణగా పని చేస్తుంది. ఇది కాలిన గాయాలను సమర్థవంతంగా నయం చేయడంలో బాగా సహాయపడుతుంది. ఇది క్రిమినాశక లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. పసుపు పొడిని కొన్ని నీళ్లలో కలిపి పేస్ట్‌లా చేసి కాలిన గాయం మీద అప్లై చేసి నెమ్మదిగా ఆరనిచ్చి కొంత సమయం తర్వాత కడిగేస్తే మంచి ఫలితం ఉంటుంది.అలాగే చందనంలో చల్లదనాన్ని, ఉపశమనాన్ని కలిగించే గుణాలు ఉన్నాయి. జర్నల్ ఆఫ్ క్లినికల్ అండ్

# మునగాకులతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలున్నాయో తెలుసా

మునక్కాయలు అంటే దక్షిణాది తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. సాధారణంగా మునగ అనగానే మనకు గుర్తుకు వచ్చేది మునక్కాయలు. వీటిని అందరూ ఇష్టంగా లాంగించేస్తారు.

మునక్కాయలు కాకుండా ఆకుల్లోనూ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పలు పరిశోధనల్లో వెల్లడయ్యింది. మనగాకులో ఎ, సి విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. మునగాకులో అనేక విటమిన్లు, మినరల్స్ ఉన్నాయి. అలాగే కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ కూడా మునగాకులో పుష్కలంగా ఉంటాయి. అసలు 4, 5 వేల ఏళ్ల నుంచే మన పూర్వీకులు మునగాకును మెడిసన్ తయారీలో వినియోగిస్తున్నారంటే ఆ ఆకు గొప్పతనం ఇట్టే అర్థమవుతుంది. ఆయుర్వేదంలో 300లకు పైగా వ్యాధులను నయం చేయడానికి ఈ మునగాకును ఉపయోగిస్తారు.



ఆరోగ్యంతోపాటు అధిక బరువును తగ్గించి, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వును కరిగించడంలో పోషకాలు లభించే ఆహార పదార్థాల్లో మునగాకులు ముందు స్థానంలో ఉంటాయి. మునగ ఆకు బెల్లీ ఫ్యాట్ ను తగ్గించడమే కాదు, రక్తంలోని అధిక చక్కెరలను నియంత్రించి శరీర భాగాల్లో పేరుకుపోయిన కొవ్వును బయటకు పంపుతుంది. పెద్ద పేగులను కూడా శుభ్రం చేసి శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచి జీవక్రియలను ఉత్తేజితం చేస్తుంది. మునగ ఆకులో వుండే పోషకాలు, యాంటీ ఆక్సీడెంట్లు శరీరంలోని వాపును తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. రక్తంలో చక్కర, కొవ్వులను నియంత్రించి గుండె పనితీరు మెరుగుపరుస్తుంది. కాలేయం, మెదడు ఆరోగ్యానికి మునగాకులో విటమిన్ -సి ఏడు రేట్లు కంటే 15 రేట్లు ఎక్కువగా ఈ ఆకులో ఉంటాయి. ప్రోటీన్లు, విటమిన్ - ఎ, కాల్షియం కూడా మునగాకుల్లో విరివిగా లభిస్తాయి.

రక్తపోటును నియంత్రించి, ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటీస్ లాంటి వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుంది. అంతే కాదు చర్మంలోని మృత కణాలను తొలగించి మృదువుగా చేస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. హార్మోన్ల సమతౌల్యతను కాపాడి, కండరాల వాపు తగ్గించి, మంచి కొవ్వును అందిస్తుంది. అలెర్జీ, ఆస్తమా, శ్వాసకోశ వ్యాధుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కాన్సర్ కణాలతో పోరాడీ ముఖ్యంగా గర్భాశయ ముఖద్వార, అండాశయ కాన్సర్లను నిరోధిస్తుంది. మెదడును కూడా చురుకుగా ఉంచుతుంది. శరీరంలో నీటి సాంద్రతను సమతాస్థితిలో ఉంచుతుంది.
ఇందులో వుండే కాల్షియంతో ఎముకలు బలంగా తయారవుతాయి. బాలింతలు తీసుకుంటే తల్లిపాలు పిల్లలకు పుష్కలంగా అందుతాయి.



## అరటిపండు తొక్కలను ఉపయోగించండిలా..!

అరటిపండు చాలా ప్రయోజనకరమైన పండు. మన శరీరానికి అవసరమైన అనేక పోషకాలను సరఫరా చేసే పండు. ఆరోగ్యంతో పాటు అరటిపండు మన చర్మానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. అరటిపండులో ఉండే విటమిన్ సి, విటమిన్ ఈ, కొవ్వు ఆమ్లాలు, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. పండు మాత్రమే కాకుండా దాని అరటి తొక్క (%దీుఱఱుఱ ావవశ్రీ%) కూడా చాలా ప్రభావవంతంగా ఉంటుంది. అరటి తొక్కలో యాంటీ బ్యాక్టీరియల్ ఎలిమెంట్స్ ఉంటాయి. వీటిని ఉపయోగించడం ద్వారా ముడతల సమస్యకు పరిష్కారం లభిస్తుంది. దీనితో పాటు పొటాషియం కూడా అరటిపండులో ఉంటుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. ఇప్పుడు ఈ అరటి తొక్కలను ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం. శనగపిండిని పిండి వంటలకే కాదు.. అందాన్ని పెంచుకోవడానికి, కాపాడుకోవడానికి ఉపయోగించవచ్చు. ఇది యాంటీ ఏజింగ్, ఎక్స్‌ఫోలియేషన్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది చర్మాన్ని లోతుగా శుభ్రపరచడం, మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీని కోసం 1 టేబుల్ స్పూన్ శనగ పిండిని తీసుకోండి. దానికి 1 టీస్పూన్ నిమ్మరసం కలపండి. ఇప్పుడు అరటిపండు తొక్కను గ్రైండ్ చేసి అందులో వేసి బాగా కలపండి.



# సీత పాత్రలో కనిపించనున్న సాయి పల్లవి

బాలీవుడ్ ఫిలిం మేకర్ నితేశ్ తివారీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించే ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ కనిపిస్తారు. రావణుడి పాత్ర కోసం యష్‌ని తీసుకున్నారు. సీత పాత్రలో సాయిపల్లవి కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు జోరుగా జరుగుతున్నాయి. ఇటివలే సాయి పల్లవి లుక్ టెస్ట్ లో పాల్గొన్నారని బాలీవుడ్ వర్గాలు తెలిపాయి. అలాగే ఈ సినిమా కోసం సాయి పల్లవి బల్క్ డేట్స్ కేటాయించారని తెలుస్తోంది. ఈ సినిమా షూటింగ్ ఫిబ్రవరి 2024లో ప్రారంభం కానుంది. వచ్చే ఏడాది జులైలో యష్ సెట్స్‌లోకి జాయిన్ అవుతాడు. ఈ సినిమా కోసం మేకర్స్, టాప్ హాలీవుడ్ స్టూడియోస్ కలిసి పని చేస్తున్నారు. మొదటి భాగం షూటింగ్ ఆగస్టు చివరి నాటికి పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు.

## జోరు పెంచిన నాని డిసెంబర్‌లో 'హాయ్ నాన్న'

హీరో నాని వరుస సినిమాలతో జోరు చూపిస్తున్నారు. ప్రస్తుతం కొత్త దర్శకుడు శౌర్యువ్‌తో చేస్తున్న 'హాయ్ నాన్న' డిసెంబర్ లో విడుదలకు సిద్ధమౌతుంది. ఈ సినిమా తర్వాత మరో సినిమా కూడా రెడీగా పెట్టారు నాని. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో మరోసారి నటించబోతున్నారు నాని. వీరిద్దరూ కలసి 'అంటే సుందరానికీ' చిత్రం చేసిన సంగతి తెలిసిందే. దీనికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చినప్పటికీ.. ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేక పోయింది. ఇప్పుడు మరోసారి ఈ కాంబో జతకడుతుంది. ఐతే ఈ సినిమా కోసం దర్శకుడు వివేక్ ఆత్రేయ రూటు మార్చుతున్నారు. వివేక్ సినిమాలు క్లాస్ వుంటాయి. క్లాస్ ఎలిమెంట్స్ తో కొత్త స్క్రీన్ ప్లే ట్రిక్స్ తో కథలు రాసుకోవడం వివేక్ స్టయిల్. 'అంటే సుందరానికీ' స్క్రీన్ ప్లే కూడా కాస్త తికమక పెట్టినప్పటికీ సినిమాని లోతుగా పరిశీలించి చూసిన వారికి భలే కొత్తగా చేశారనే అనుభూతిని ఇచ్చింది. ఐతే ఇప్పుడు నానితో చేయబోయే సినిమా మాత్రం వివేక్ స్టయిల్ కీ కొంచెం భిన్నంగా ఉంటుందని తెలుస్తోంది.

## కిరణ్ అబ్బవరం పెట్టిన పోస్టు వైరల్



ముందు చెప్పినట్లుగానే బిగ్ బాస్ ఏడో సీజన్ ఉల్టా పల్టాలా సాగుతుంది. ఇప్పటికే 4 వారాలు పూర్తయిపోయాయి. అయితే మూడు వారాల నామినేషన్‌ల కంటే నాలుగో వారం నామినేషన్ కోసం బిగ్ బాస్ లవర్స్ తెగ వేయిట్ చేశారు. అందుకు ముఖ్యం కారణం రతిక .టైటిల్ హాట్ ఫేవరైట్‌గా బిగ్‌బాస్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రతిక నాలుగో వారం ఎలిమినేట్ అయింది. పల్లవి ప్రశాంత్‌కు వెన్నుపోటు పొడవడం, యావర్‌ను కంటెండర్‌గా, హౌజ్‌మేట్‌గా చూడాలని అతనికి చెప్పి.. కన్ఫెషన్ రూమ్‌లో మాత్రం వ్యతిరేకంగా మాట్లాడటం, హౌజ్‌లో లవ్ ట్రాక్స్ నడపడం.. ఇలా అవసరానికి మాత్రమే వాడుకునే లక్షణాలు ఉండటం వంటి పలుకారణాలతో రతిక ఎలిమినేట్ అయింది. ఇదిలా ఉంటే.. రతికపై టాలీవుడ్ కుర్ర హీరో కిరణ్ అబ్బవరం పెట్టిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.
కిరణ్ అబ్బవరం తాజాగా నటిస్తున్న చిత్రం రూల్స్ రంజన్. రుథిరమ్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా అక్టోబర్ 06న విడుదల కానుంది. ఈ క్రమంలో మేకర్స్ బ్యాక్ టూ బ్యాక్ అప్‌డేట్‌లు ఇస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించి కిరణ్ అబ్బవరం ట్విట్టర్‌లో ఆన్‌లైన్ చాట్ సెషన్ నిర్వహించాడు.

## త్రిష ఒడిలో ఎవరీ బుడతడు..?

త్రిష ఒడిలో ఎవరీ బుడతడు..? దక్షిణాది సినీ పరిశ్రమలో వన్ ఆఫ్ ది బిజీయెస్ట్ హీరోయిన్‌గా మారిపోయింది చెన్నై చంద్రం త్రిష. రెండు దశాబ్దాలకుపైగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ మూవీ లవర్స్‌ను ఫిదా చేస్తోంది త్రిష . ఈ ఏడాది మణిరత్నం భారీ మల్టీస్టారర్ పొన్నియన్ సెల్వన్-2తో సూపర్ సక్సెస్ అందుకున్న త్రిష.. ప్రస్తుతం వరుస సినిమాలతో తీరిక లేకుండా ఉంది. సోషల్ మీడియాలో ఈ భామకుండే క్రేజ్ ఎలాంటిదో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా త్రిష ఒడిలో బుడతడు సందడి చేసిన వీడియో ఒకటి ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇంతకీ ఆ పిల్లాడు ఎవరై ఉంటారు.. అంటూ తెగ చర్చించుకోవడం మొదలుపెట్టారు వీడియో చూసిన నెటిజన్లు. మరి త్రిష ఎత్తుకున్న బుడతడెవరనే కదా మీ డౌటు. మలయాళ నటి మియా జార్జ్ కుమారుడు. త్రిష వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటించిన చిత్రం ది రోడ్. ఇందులో మలయాళ భామ మియాజార్జ్ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ టైంలో త్రిష ఇలా మియాజార్జ్ కుమారుడిని ఎత్తుకొని కనిపించింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ది రోడ్ అక్టోబర్ 6న థియేటర్లలో సందడి చేయనుంది. త్రిష నటిస్తోన్న సినిమాల్లో ఒకటి లియో. విజయ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. త్రిష మరోవైపు మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్ నటిస్తోన్న రామ్.. పార్టు 1, సథురంగ వెట్టై 2, కమల్ హాసన్- మణిరత్నం కాంబో ప్రాజెక్ట్ కమల్ హాసన్ 234, అజిత్‌కుమార్, మగిజ్ తిరుమేని కాంబోలో వస్తున్నలో నటిస్తోంది.





# ఎన్టీఆర్ అభిమానులకు కొరటాల గుడ్ న్యూస్..

### 'దేవర' ఒకటి కాదు రెండు..

ప్రస్తుతం ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న దేవర. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత తారక్ నటిస్తోన్న ఈ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జనతా గ్యారేజ్ లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత తారక్, డైరెక్టర్ కొరటాల శివ కాంబోలో ఇది.

పాన్ ఇండియా లెవల్లో ఈ మూవీని తెరకెక్కిస్తుండగా.. బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. ఈ తోనే తెలుగు తెరకు పరిచయం కాబోతుంది జాన్వీ. అలాగే ఆదిపురుష్ తో ప్రేక్షకులను అలరించిన సైఫ్.. మరోసారి దేవరతో దక్షిణాదిలో సందడి చేయబోతున్నారు. కొద్ది రోజులుగా ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తాజాగా ఈ మూవీ నుంచి ఓ స్పెషల్ సర్ ప్రైజ్ ఇచ్చాడు డైరెక్టర్ కొరటాల శివ.
ఆ వీడియోలో కొరటాల శివ మాట్లాడుతూ.. 'దేవర కథ విషయంలో ముందుగా ఎన్టీఆర్ తోపాటు మేమంతా ఉద్వేగానికి గురయ్యాం. ఎందుకంటే కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తున్నాం. ఇందులో బలమైన పాత్రలు చాలా ఉన్నాయి. ఎంతో ఉత్సాహంగా షూటింగ్ ప్రారంభించిన తర్వాత ఆ ప్రపంచం మరింత పెద్దదైపోయింది
. కొన్ని షెడ్యూల్స్, షూటింగ్ ఔట్ పుట్ తో మాలో మరింత రెట్టింపు ఉత్సాహం కలిగింది. ఈ లో ఒక్క డైలాగ్, ఒక్క సీన్ కూడా తీసెయ్యలేము. అందుకే ఒక్క భాగంలో ఇంత పెద్దకథను ముగించేయడం తప్పు అనిపించింది. అందుకే పాత్రలు, వాటి భావోద్వేగాలను పూర్తిస్థాయిలో చూపించాలంటే ఒక్క పార్ట్ లో కుదురదనుకున్నాను. అందరితో చర్చించి పార్ట్ 2 నిర్ణయం తీసుకున్నాను ' అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరలవుతుండగా.. తారక్ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రేక్షకుల ముందుకు ఏకే 62తో వస్తున్న అజిత్

### సినిమాపై ఎంతో అంచనాలు

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా. ఏకే 62గా తెరకెక్కుతున్న ఈ మూవీకి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇప్పటికే దుబాయ్ ఎయిర్‌పోర్టులో త్రిష, అజిత్, మ్యూజిక్ డైరెక్టర్ దేవీ శ్రీ ప్రసాద్ కనిపించిన విజువల్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. తాజాగా ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి అధికారిక అప్‌డేట్ వచ్చింది. నేడు దేశంలో షూటింగ్ షురూ అయింది. ఈ చిత్రానికి అజిత్ మొత్తం 110 రోజులు కాల్షీట్లు ఇచ్చాడని సమాచారం. కాగా ఈ షెడ్యూల్ తర్వాత చెన్నైలో జరుగనున్న షూటింగ్‌లో పాల్గొననున్నాడు. షూటింగ్ కోసం మేకప్ వేసుకుంటున్న స్టిల్ ఒకటి ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేస్తూ.. అప్‌డేట్ అందించింది త్రిష. నాన్‌స్టాప్‌గా తాజా షెడ్యూల్ కొనసాగనున్నట్టు సమాచారం.
ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్ దత విలన్‌గా నటిస్తున్నాడు. భారీ బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.
సాధారణంగా మగిజ్ తిరుమేని సినిమాను ఆలస్యం కాకుండా అనుకున్న షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తుంటాడని తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం ఈ చిత్రాన్ని 2024 వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు రావాలని ప్లాన్ చేస్తున్నాడట డైరెక్టర్. ఈ ఏడాది తునివు సినిమాతో తెలుగు, తమిళ ప్రేక్షకులను పలుకరిం చాడు అజిత్. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది.